ఉత్తమమైన రకము! చౌకగాను!
నిప్పు పెట్టెలు
మంచి కమిషనుతో "స్టాండర్డ్" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

ఆంధ్రపత్రిక.

"సాలిడ్" పరువాతము, కీళ్లనొప్పులు మున్నగువానికి ప్రసిద్ధి చెందిన
పుత్తూరు మూలికాతైలము
2 ఔన్సులు రూ. 1-8-0.
స్మిత్ స్టాన్సింగు కంపెని,
పెద్దనాయకన్ వీధి, మద్రాసు 1.
ఏజెన్సీ వివరములకు:
యూనియన్ ట్రేడింగ్ కంపెనీ,
34, గిడ్డంగివీధి, మద్రాసు 1.

316679

The Andhra Patrika, Madras. } Regd No. 1118 Vol. 33 FRIDAY 11th October 1946 No. 162 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

ఢిల్లీ మంతనాల్లో వేవెల్‌కు సంపూర్ణాధికారం

జాతీయశ్రేయస్సు, ప్రజల క్షేమం ప్రధానమైనవిగా కమ్యూనిస్టులు పరిగణిస్తే చైనాసమస్య పరిష్కారం కాగలదని చాంగ్‌కైషెక్



నాంకింగ్, అక్టోబరు 9: రేపు అక్టోబరు 10 వ తేదీన చైనా రిపబ్లిక్కు యొక్క 35 వ జన్మదినోత్సవం. ఈ ఉత్సవాగమన సందర్భాన నేడు జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ రేడియోలో ప్రసంగిస్తూ, దేశమందు శాంతి జాతీయైక్యతల నెలకొల్పుటయే ప్రజల ప్రధాన కర్తవ్యమని విజ్ఞప్తి చేశాడు.

"కమ్యూనిస్టులు కొన్ని ప్రాంతములలో స్వకీయాధిపత్యమును సాధించి, దేశమును భిన్నాభిన్నం చేయడానికి కుట్రపన్నుతున్నారు. వారి దుష్ట్రయత్నం విరమించి జాతీయ ప్రభుత్వంలో పాల్గొనవలయును. దేశము నెదుర్కొన్న ప్రమాదాన్ని గురించి హెచ్చరికచేసే జనరలిస్సిమో ఇలా అన్నాడు:-ప్రతిపౌరుడికీ ఇది జీవన్మరణ సమస్య. వీనిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వానికీ ప్రజలకూ కూడా ఉన్నది. శాంతియుతమైన పరిష్కారము లభించగలదనే ఆశ ఉన్నంతవరకూ ప్రభుత్వము అంతరంగిక సంక్షోభము ఎంత తీవ్రరూపమును ధరించినప్పటికీ శాంతి మార్గమును పరిత్యజించదని నేను ప్రజలకు హామీ ఇస్తున్నాను. ప్రభుత్వ విధానమును సరిగా గ్రహించుకోలేక పోవడంవలన ప్రజలలో కొంత అశాంతి బయలుదేరినది. కాబట్టి నేనీ విషయమును విస్పష్టము చేయుగోరుతున్నాను. ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించుటకు మనము శాంతియుతమైన సమాధాన మార్గమునే అనుసరించవలెను. కమ్యూనిస్టులతో నిష్కపటంగా రాయబారాలు జరిపి సమాధానానికి రావలెనని ప్రభుత్వము హృదయపూర్వకముగా వాంఛిస్తున్నది. పరిస్థితులు ఎంత తారుమారైనప్పటికీ, ప్రభుత్వము ఈ మార్గమును విడనాడదు. ప్రజలయొక్క యోగక్షేమములు జాతీయ శ్రేయస్సు ఇవి రెండే అన్నిటికంటే ప్రధానమని చైనీయ కమ్యూనిస్టులు అవగాహన చేసుకోవాలి. ఇది జరిగిన మరుక్షణమే ప్రతిష్టంభన పరిష్కారమై పోగలదు. కమ్యూనిస్టులకూ ప్రభుత్వానికీ మధ్యవర్తిగా పనిచేస్తున్న జనరల్ మార్షల్, కమ్యూనిస్టు ప్రతినిధి అయిన జనరల్ చూఎన్‌లైతో సంప్రతించడానికి పాంగై వెళ్లాడు, కాని చూఎన్‌లై అక్కడ

(2 వ పేజి చూడుడు)

వార్ధక్యంలో బెర్నార్డుషా

లండన్, అక్టోబరు 9: నేడు లండను నందలి సెంటుపాంక్రాసు టౌనహాలులో జార్జి బెర్నార్డుషా గారికి "సెంటుపాంక్రాస్ పౌరస్వాగత్త్వ మొసంగు ఉత్సవము జరుగవలసియుండెను కాని ఈ ఉత్సవమునకు ఆయన హాజరుకాలేదు. లండను బసలో నిన్న ఆయన పడెను. ఆయన కాలికి గాయముతగిలెను. వైద్యుల సలహాపై ఆయన బయటికివెళ్ల లేదు.

రికార్డు చేయబడిన ఆతని ఉపన్యాసము సభలో వినిపించబడెను. వార్ధక్యము వల్ల తాను మాటిమాటికి పడుట సంభవించుచున్నదని కణుసగూడ పుట్టినదని ఈ కారణముచేత స్వయముగావచ్చుట కంటె తన కంఠమును వినిపించుటయే ఉత్తమమని తలచెనని రికార్డుచేయబడిన ఉపన్యాసములో ఆయన చెప్పెను.

తాము జోక్యం కలిగించుకోరాదని బ్రిటిష్ అధికారుల అభిప్రాయం

త్వరలో సమాధానం కుదరగలదని ఆశ

పండిట్ నెహ్రూ విధానంపై లండన్ వర్గాల వ్యాఖ్య

లండన్, అక్టోబరు 9: ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతూ ఉన్న రాయబారాల విషయంలో తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి వైస్రాయి వేవెల్‌కు బ్రిటిష్ ప్రభుత్వం అధికారంఇచ్చినట్లు తెలుస్తున్నదని, గ్లోబ్‌ఏజన్సీ విలేఖరి వ్రాస్తున్నాడు.

రాయబారాలనుగురించిగానీ తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ విధానంగురించి గాని బ్రిటిషు అధికార వర్గాలు ఏమి చెప్పడానికీ నిరాకరిస్తున్నారు. ఏం చెపితే ఏ పక్షానికి కష్టంగా ఉంటుందో, అందువల్ల పరిస్థితులు ఏ విధంగా మారిపోతాయో నని వీరు మౌనం వహించినట్లు తెలుస్తుంది.

వైస్రాయి నిర్వహించవలసిన బాధ్యత భారమైందనీ అతిక్లిష్టపరిస్థితుల వారు ఎదుర్కొనవలసివుందనీ, కనుక ఢిల్లీమంతనాలు తేలేవరకూ, ఎవ్వరూ ఎలాంటి అభిప్రాయం ప్రకటించకుండా ఉంటం మంచిదనీ బ్రిటిషు రాజకీయజ్ఞులు సూచిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా కాంగ్రెస్‌కూ, లీగ్‌కూ త్వరలోనే సమాధానం కుదరగలదనీ, కొందరు ఆశిస్తున్నారు. ఈ సమాధానాన్ని వివరిస్తూ కాంగ్రెస్-లీగ్ అధ్యక్షుల సంయుక్త ప్రకటన వెలువడగలదని కూడా వీరు అంటున్నారు.

తాత్కాలిక ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ పండిట్ నెహ్రూ ప్రసంగాలు ఇక్కడ కొందరికి కష్టకారకమైంది.

పర్యవసాన ప్రకటనకు మరికొంత వ్యవధి అవసరమని భోపాల్

న్యూఢిల్లీ, అక్టోబరు 10: భోపాల్ నవాబుగారు ఈ ఉదయం గాంధీజీతో అరగంటసేపు సంప్రతించారు. ఈ సంభాషణ అనంతరం భోపాల్ నవాబుగారు జిన్నాతోకూడా కలుసుకున్నారు.

ప్రస్తుత సంభాషణల పర్యవసానాన్ని రేపు ప్రకటిస్తారా అని ప్రశ్నించగా, అతి ప్రధానమైన విషయాలను గురించి ప్రస్తుతం రాయబారాలు జరుగుతున్నవనీ, ప్రకటన జరగడానికి ఇంకా కొంత వ్యవధి అవసరమనీ బదులు చెప్పారు.

ఇండియాకు త్వరలో ఆంగ్ సెన్‌రాక

బర్మాలో కొత్త ఎన్నికలు

రంగూను, అక్టోబరు 9: వచ్చే ఏప్రిలు మాసంలో బర్మా శాసనసభలకు కొత్త ఎన్నికలు జరుగును. జనవరి ఆఖరుకు వోటర్ల జాబితాలు తయారగును. 25 సం॥ల వయస్సు గలవారికే యిదివరకు వోటింగు హక్కుకలదు కాని యిప్పుడు 21 సం॥ల వయస్సు గలవారికి కూడా వోటింగు హక్కు యివ్వబడినది. అందువల్ల వోటర్ల సంఖ్య హెచ్చగును. 50 లక్షల మంది వోటర్లుగా చేర్చబడెదరు.

కొత్తగా ఎన్నుకోబడిన శాసనసభ్యవర్గములద్వారా బర్మా రాజ్యాంగపరిషత్తుకు సభ్యులు ఎన్నుకోబడుదురు.

ఎన్నికలకు అభ్యర్థులుగా నుండెడివారు తమ నామినేషను కాగితములను ఫిబ్రవరి నాటికి దాఖలు చేయవలెను.

బర్మా తాత్కాలిక ప్రభుత్వవర్గపు డెప్యూటీ చెయిర్మను అగు యూ ఆంగ్ సాన్ గారు భారతదేశ నాయకులను కలిసికొని మాట్లాడుటకు ఇండియాకు విచ్చేయదలంచిరి.

చర్చిలుగారు బ్లాకుపూలు సభలో చేసిన ప్రసంగమును ఆంగ్ సాన్ గారు గర్హించిరి. బర్మా యిప్పుడు బ్రిటిష్‌వారికి ప్రతికూలంగా లేదని చెప్పెను. చర్చిలుగారు నిర్వచించిన ఫోరణిని బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించే యెడల నిజంగా జర్మనులకు బ్రిటిష్ వారిపై అసహ్యము తప్పకుండా కలుగగలదనిరి.

ఢిల్లీ రాయబారాల్లో స్తబ్ధత; సమాధానంకొరకు భోపాల్ కృషి

న్యూఢిల్లీ, అక్టోబరు 9: ఎలాగైనా సరే కాంగ్రెసుకూ, ముస్లింలీగుకూ సమాధానం కుదర్చాలనే పట్టుదలతో భోపాల్ నవాబ్‌గారు ఇవాళంతా గాంధీజీ, జిన్నాలతో సంప్రతింపులు సాగిస్తూనే ఉన్నారు.

గాంధిజీని మూడుదఫాలూ, జిన్నాగారిని రెండుమార్లూ కలుసుకున్నారు.

లియాఖత్ అలీఖాన్‌గారి బసలో సాయంకాలం ఒకగంటసేపు లీగ్ కార్యవర్గ సమావేశం జరిగింది. నిర్ణయాలేమీ జరుగలేదు. తిరిగి రేపుసాయంకాలం కార్యవర్గం సమావేశమౌతుంది. ఏ వేళ సమావేశము అయ్యేది నిర్ధారణ కాలేదు. రేపటి మార్పులను, పరిణామమునుబట్టి నిర్ణయం కావచ్చును.

ఈ అనిర్ణయ స్థితినిబట్టి రాయబారాలు ఒకదారికి రాలేదని గ్రహించవలసి వస్తున్నది.

కాంగ్రెసు, లీగ్ సమాధానం కుదిరిందనీ, కొద్దిమార్పులతో ఒడంబడిక ఈవారాంతంలోగా వెలువడగలదనీ నిన్నటివరకూ పరిశీలకులు భావిస్తూ వచ్చారు.

నిన్న ఇవాళ్లలో పరిస్థితులు మారిపోయినవి. క్రిందటి నాలుగైదు రోజుల సంప్రతింపుల్లోనూ బాదాపు సమాధానం కుదిరింది అని అనుకున్న విషయాలను తీరా కాగితం మీద పెట్టవచ్చేసరికి, అది ఉభయులకూ సమ్మతంగా ఉన్నట్లు కన్పించలేదు. (2-వ పేజి చూడుడు)

వేవెల్ నెహ్రూ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, వైస్రాయి లార్డ్ వేవెల్ ఈనెల 15 వ తేదీన బొంబయికి వెళుతారని తెలుస్తూ ఉంది. దాదాపు అదే సమయంలో పండిట్ నెహ్రూ సరిహద్దు రాష్ట్రానికి వెళుతూ ఉన్నాడు.

ప్లానింగ్ కమిటీ

ప్లానింగ్ బోర్డు అధ్యక్షులుగా కేంద్ర ప్రభుత్వం కె. సి. నియోగిని నియమింపనున్నట్లు తెలుస్తున్నది. బోర్డుసభ్యులుగా జహీర్ హుస్సేన్, కె. టి. షా గార్లను నియమిస్తారని కూడా తెలుస్తున్నది.

"వీలైనంత త్వరగా యావత్తు సైన్యాన్ని జాతీయం చేస్తాం"

భారతప్రభుత్వ రక్షణశాఖాసభ్యుడు సర్దార్ బల్దేవ్ సింగ్ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: "మన భారత సైన్యం మహోన్నతసంప్రదాయముల నెలకొల్పినది. కొద్దికాలంక్రిందటే ఏర్పడినా మన నౌకా, వైమానికదళములు మంచి పేరు సంపాదింపకలిగినవి. ఆ పేరు, ప్రతిష్ఠలను పదిలంగా కాపాడుతాము. కాని ఏ స్వతంత్రభారతస్థాపనకొరకు అనేకమంది భారతమాతా పత్రికా పుత్రులు అపారమగు త్యాగములు చేసిరో అట్టి స్వతంత్రభారతదేశమున ఇంకను ఉన్నతమైన, నవ్యమైన ప్రమాణముల నెలకొల్ప మనం ప్రయత్నించెదము. మన మతం, మన జాతి, మనరాష్ట్రం ఏది అయినప్పటికీ స్వతంత్రభారతదేశం అందరికీ ఒకటిగానే ఉంటుంది. ఆ స్వాతంత్ర్యాన్ని, ఆ స్వాతంత్ర్యంవల్ల కలుగు సంతోషాన్ని అందరం సమంగానే అనుభవిస్తాం.

"మీరు మీ ఐక్యతకు పేరు పొందారు. మతాలు కల్పించు అగాధాలను మీ రెరుగరు. ఐక్యతను మీరు కాపాడుతూ వచ్చారు. మీరు అందరూ ఏకవర్గంగా ఉంటున్నారు. ప్రజలకు ఐక్యత, ఏకత్వం అత్యవసరమని అందరికంటే ఎక్కువగా మీకే తెలుసును. అనేక రణరంగాలలో సైన్యంలోని హిందువులు, ముస్లింలు, సిక్కులు, తదితరులు ఒకరిపక్కన ఒకరు నిలబడి రక్తం ధారపోశారు. కష్టకాలంలో ఒకరికొకరు అండగాఉన్నారు. అభావం, ఆశత్వమే మిమ్ముల నింతశక్తివంతంగా చేసింది. మీరు ఆఐక్యతను కాపాడాలి.

"నాకు సంబంధించినంతమటుకు మీకొక్క విషయం చెపుతున్నాను. భారతదేశంసేవ చేసేవిషయంలోగాని, మీకుసేవ చేయడంలో గాని మతివిషయాలు కాని,

(2 వ పేజి చూడుడు)

ఆసాం బెంగాలుతో చేరకాం॥ బలవంతపెట్టదు

పండిత నెహ్రూ ప్రకటన

బెజ్‌పూరు, అక్టోబరు 9: 'ఆసాము బెంగాలుతో ఒక వర్గంగా చేరవలెనని కాంగ్రెసు బలవంత పరుచుటలేదు. ఈ విషయము యెవరికి వారు నిర్ణయించుకొనవలసినదని మా యభిప్రాయము. ఇందు విషయమై ఆసాము యిదివరకే తన అభిప్రాయమును ప్రకటించియున్నది. భవిష్యత్తు యెట్లుండునో నేను చెప్పజాలను కాని, తనకు యిష్టంకానిది ఆసాము బెంగాలుతో ఒకవర్గంగా చేరవలెనని బలవంత పరుచు పరిస్థితి దురూహ్యము" అని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు పండిత జవహర్లాల్ నెహ్రూగారు నాగా జాతీయ సంఘ నాయకునికి వ్రాసిన లేఖలో చెప్పుచున్నారు. 'బ్రిటిషువారు భారతదేశము నుండి వెడలిపోయిన యెడల నాగులు ఇండియా చైనాలమధ్య ఒంటరివాళ్లై పోయెదరు. కనుక తప్పని సరిగా నాగుల దేశము భారతదేశములోను, ఆసాములోను అంతర్భాగముగా నుండవలసియున్నది. ఆసాముతో నాగలకు సన్నిహిత సంబంధము లేర్పడియున్నవి' అని నెహ్రూగారనుచున్నారు.

భారతదేశము స్వతంత్రమైనప్పుడు కొండజాతులవారితో వ్యవహరించుటకు కేంద్రమునందును, వివిధరాష్ట్రములలోను గూడ ఒక ప్రత్యేకశాఖయుండునని పండితనెహ్రూగారు చెప్పుచున్నారు.

చాగలమర్రి పోలీసు కాల్పులలో ఒకరి మరణం

(స్వకీయ విలేఖరి)

నంద్యాల, అక్టోబరు 9: ఇక్కడికి 40 మైళ్లదూరానఉన్న చాగలమర్రిలో నిన్నసాయంకాలం పోలీసు కాల్పులు జరిగాయి. ఒక ముస్లిము అక్కడికక్కడ చనిపోయాడు. మరిద్దరు ముస్లిములకు తీవ్రమైన గాయాలు తగిలాయి. వీళ్లను నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ముస్లిముల మసీదు ముందుగా మేళతాళాలతో హిందువుల ఊరేగింపులు జరిగే విషయమై ఇక్కడ కొంతకాలంగా మత విషయక తగాదాలు ఉన్నవి. నిన్నను హిందువుల ఊరేగింపు ఒకటి పోలీసు బందోబస్తుతో మసీదు సమీపానికి చేరే సరికి ఆల్లరి ప్రారంభమయింది. ముస్లిములు రాళ్లురువ్వారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు కూడా దెబ్బలు తగిలాయి, ఆయన ఆజ్ఞపై రిజర్వుపోలీసులు ముందులాఠీఛార్జి, తర్వాత కాల్పులూ జరిపారు. ఇంకెంతమందికి గాయాలయాయో ఏమిటో ఇంకా తెలియలేదు. డిప్యూటీ కలెక్టరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు అల్లరుల సందర్భంలో అక్కడే ఉన్నారు. కర్నూలు జిల్లా మేజస్ట్రేటు, జిల్లా సూపరింటెండెంటు చాగలమర్రి వెళ్లారు.

గ్రామం అట్టుడికినట్లు ఉడికిపోతుంది. చాలామంది ముస్లిములు పరిసర గ్రామాలకు పారిపోతున్నారు. అధికారులు ఇంతవరకూ 50 మంది ముస్లిములను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. అని మా కర్నూలు విలేఖరి వ్రాశాడు.

కేంద్రప్రభుత్వ పన్నువిధానం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: విలైనంతవరకూ విదేశీయులపైనే యెక్కువగా పన్నువిధించడం భారత ప్రభుత్వం పన్నువిధానమైనట్లు తెలుస్తున్నది. ఆ ప్రకారం తేయాకు ఎగుమతులపై పన్నువిధించడానికీ, దూదిపై యెగుమతి పన్నును యెక్కువచేయడానికీ ప్రభుత్వంవారు ఆలోచిస్తూ ఉన్నట్లు తెలుస్తున్నది.

గ్రీస్ అంతర్యుద్ధం: ప్రభుత్వ సేనలతో వామపక్షంవారి సంఘర్షణలు

ఏథెన్సు, అక్టోబరు 9: గ్రీసు ఉత్తర ప్రాంతములో ఫ్లోరినుఅనే గ్రామంవద్ద గత రాత్రి దోపిడిమూకతో గ్రీకుసైనికులు పోరాడిరి. ఈ దోపిడిగాండ్లు మరఫిరంగులతో చేఫిరంగులతో వచ్చి గ్రీసు సైనిక మకాములపై దండెత్తిరి. కాని గ్రీకుసైనికులు వచ్చి వారిని తరిమివేసిరి. మరొకదోపిడి ముఠా 100 మంది వచ్చి ఫ్రెంచి ఖనిజ వ్యాపారపుకంపెనీ పుద్యోగస్థులకద్ద 250 పౌనుల ద్రవ్యమును 50 లక్షల డ్రాక్మను రొక్కమును అపహరించిరి. సెలోనికోకు తూర్పుగా నున్న చాలోయిడైస్ అనేగ్రామంలో యీదోపిడి జరిగెను. ఈ ముఠాకు గ్రీసులోని పెనుకటి ఈలాస్‌సాస్ట్రీ సైనికోద్యోగులు నాయకత్వము వహించిరి.

ఈముఠాలవారు యుగోస్లావియానుంచి వస్తున్నారు. వీరు గ్రీసులోని కమ్యూనిస్టులతో చేరి యీ అల్లరులను చేయుచున్నారు. ఈవిషయమును అముఠాలలో పట్టుపడినవారు న్యాయవిచారణకర్తలయెదుట నిన్న చెప్పిరి.

గ్రీసుకు బ్రిటిష్ ఆయుధాలు కావాలి

ఉత్తర గ్రీసులో పొరతక్షణదళమునకు ఆయుధాలు కావాలి. తమకు ఆయుధములను సప్లయి చేయవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వమును గ్రీసుప్రభుత్వము కోరినది.

(2 వ పేజి చూడుడు)

ఇవిగో! అందమైన డబ్బీలలో దొరకును
శాస్త్రీయ మగ్గు REGISTERED TRADEMARK "టి. టి." ఇంగువ
ఆనందము — ఆరోగ్యము — బలము నిచ్చును.
రుచ్యమై జీర్ణకారి అయిన మిస్కీ యింగువ.
ది 10-10-46 నుండి ధరలు.
1 సేరు రు. 1-10; ½ సేరు రు. 0-14; 1 పౌ॥ రు. 2-10; ½ పౌ॥ రు. 1-6; ¼ పౌ॥ రు. 0-12.
మరా:—ఇకనుండి బహుమతి కూపనులేదు.
RASHID JAMSHED SONS & CO.,
Head Office: BOMBAY
MADURA, KUMBAKONAM, MADRAS

హాయిర్ బెల్టింగు
ట్రోజన్ మార్కు
ఉత్తమమైన ఇంగ్లీషు మేక్
ధరలు: 1¾" రు 1-2-0; 2" రు 1-4-9; 2½" రు 1-9-9, 3" రు 1-14-10; 4" రు 2-9-3; 6" రు 3-13-9.
తక్షణమే సప్లయిచేయువారు:
The Stores Marketing Co. of India,
22, Linga Chetty St,
Phone: 4162. MADRAS. Grams: Stosmac.

గంటల పంచాంగం

వ్యయ సం॥ ఆశ్వయుజ బ॥ ప్రథమ
1946 సం॥ అక్టో 11 శుక్రవారం
సూ॥ ప్రథమ రా 11-31 కి ప 12-24.
బు॥ ద్వితీయ అక్టో 12 శనివారం
సూ॥ ద్వితీయ రా 8-40 అస్త ప 10-23 వర్జ్యం
సా 7-10 ల 8-38 కు.

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ ఆశ్వయుజ బ॥ ప్రథమ
శుక్రవారము

రక్షణ సభ్యుని ప్రసంగము

బుధవారము రాత్రి, భారత రక్షణమంత్రి, భారత సైన్యముల కిచ్చిన సందేశము, జాతీయ ప్రభుత్వసభ్యుడు బోధించవలసిన ఆశయములతోనే నిండియున్నది. సైన్య అభివృద్ధికి ప్రభుత్వము ఏ లక్ష్యముతో పాటుపడదలచినదీ, సైన్యము ఏ ఆశయమును దృష్టియందుంచుకొని వ్యవహరించ వలసినదీ, ఆయన వ్యక్తీకరించెను.

బ్రిటిషు సైన్యములోని భాగము తప్ప ప్రత్యేకముగా, భారతసైన్యమనునది లేదని, కొందరిదివరలో అనియుండిరి. ఈ వ్యాఖ్యానము ఎంతవరకు సవ్యమైనదని ఇపుడా లోచింపనవసరము లేదు. కేంద్ర ప్రభుత్వము జాతీయమైనపుడు, భారతీయులతో కూడిన సైన్యము లన్నియు భారతసేనగనే పరిగణింపవలెను. సర్దార్ బలదేవసింగుగారు చెప్పినట్లు, "తాత్కాలిక జాతీయ ప్రభుత్వ స్థాపనతో భారతదేశమున గొప్ప పరివర్తన కలిగినది. ప్రపంచముకూడ, ఆ మార్పును గమనించినది." అదే విధముగ, భారత సైన్యముకూడ ఈ అనుభూతిని పొందకయుండదు. ప్రప్రథమముగా స్వదేశీయుడైన రక్షణ సభ్యుడు దేశ స్వాతంత్ర్యమును, రక్షణాశయముల గురించి వారికి బోధించెను.

స్వాతంత్ర్యము, రక్షణ అవినాభావ సంబంధముకలవి. అందువల్లనే రక్షణసభ్యుడు ఈ విషయమున సైన్యమునకుగల భారమును, బాధ్యతను వారికివిధముగ తెలియజేసెను. "ఒక జాతి యొక్క భద్రత, అభివృద్ధి స్వశక్తియందలి విశ్వాసము వల్లను, స్వాతంత్ర్యమును అపహరించ ప్రయత్నించు శక్తులను నిరోధింపగలుగుట మీదను ఆధారపడి యున్నది. సైన్యము ఆ రెంటికీ మూలము" కాబట్టి ఆ ఆశయముతోనే, సైన్యము వ్యవహరించవలసియున్నది; ప్రభుత్వము దాని విస్తరణను, అభివృద్ధిని ప్రోత్సహించవలసి యున్నది. జాతీయప్రభుత్వము సైన్యములను, సత్వరముగ జాతీయ మొనర్చుటకు కృషిచేయుచున్న రక్షణ సభ్యుని ప్రకటన అటు సైనికులకు, ఇటు, ప్రజకు సంతృప్తి నివ్వగలదు. జాతీయప్రభుత్వ మనునది తన పేరును సార్థక పరచుకొనుటకు, ప్రప్రథమముగా ఈ కార్యమున కుపక్రమించవలసి యున్నది. ప్రభుత్వము జాతీయమైనపుడే ప్రజకు ప్రభుత్వమునకు పరస్పర సాన్నిహిత్యము, సామరస్యము ఏర్పడగలదు. అదే విధమైన భావములు సైన్యము ప్రజలమధ్య ఏర్పడపలేననిన సైన్యము కూడ జాతీయమగుట అవసరము.

ఈ సత్యమును గుర్తించే, రక్షణ సభ్యుడిట్లు చెప్పెను. "ప్రజకు సైన్యములకు బకరికొకరికి స్నేహ గౌరవభావము లేర్పడవలెను. సైనికులను, ప్రజకు దూరము చేయుటకు వీలులేదు. వారు ప్రజల భద్రతను కాపాడుటకు నియమితులపుటే కారణము; అయితే ప్రజలు కూడా వారిని స్వజనులుగా ఎంచి గౌరవ మర్యాదలను చూపవలెను." ఈ భావమును వెలిబుచ్చుటవల్ల బలదేవ్‌సింగుగారి ఉపన్యాసము జాతీయ ప్రభుత్వ రక్షణ సభ్యత్వమునకు సార్థకముగ నున్నదని చెప్పవచ్చును. సేవను జాతీయము చేయు తలపెట్టుటవల్ల, బ్రిటిషు ఉద్యోగులకు అన్యాయము జరుగదను ఆయనిచ్చిన హామీలు, వారి అపోహలను తొలగించగలదు. సైన్యమును ఆధునిక పద్ధతుల మీద నిర్మించుటకు వారి సహకారము, సలహాలను, ముందు కూడ ప్రభుత్వము తీసికొనగలదు.

జాతీయ ఐక్యతాదర్శమును గురించి రక్షణసభ్యుడు అమోఘమైన విజ్ఞప్తిని ఉద్బోధనను చేసియుండెను. దేశములోని రాజకీయ పక్షము లెన్ని విభేదములతో కూడుకొనియున్నప్పటికి సైన్యము మాత్రము అన్ని సందర్భములందు, సమయములందు, ఏకీభావమును కలిగియుండవలెను. ఇది శిక్షణ కార్యసాధనలకే గాక, దేశ రక్షణకు కూడ అవసరము. ఇంతవరకు దేశమును పీడించుచున్న సాంఘిక విరోధభావములు సైన్యములో ఏర్పడకుండుట అదృష్టమనే చెప్పవలసియున్నది. రక్షణ అవసరముల ననుసరించి, దేశ విభజన సాధ్యముకాదనే పాకిస్థానును బ్రిటిషు ప్రభుత్వము కూడ తిరస్కరించినది. కాబట్టి సైన్యమునందు జాతీయతకు స్వాతంత్ర్యమునకు తప్ప మరొక భావము ఏర్పడకుండ చూడవలసియున్నది. తన అధికార నిర్వహణలో, సాంఘిక శక్తిపాతమును గాని, మరితర సంకుచిత భావమును దేనినిగాని రానివ్వనని రక్షణసభ్యుడు చెప్పెను. సైన్యము విషయమున జాతీయ ప్రభుత్వ లక్ష్యముల నీ విధముగ తెలియజేసెను. "మేము ఆశించెడి దేదో మీకు నేను తెలియచేయనీయండి. మన దేశము గర్వింపతగిన, స్వచ్ఛమైన జాతీయసేనను నిజమైన జాతీయ పద్ధతుల మీద నిర్మించుటయే మా ఆశయము."

కేవలము, శిక్షణ, స్వరక్షణ, ఏకీభావ సంప్రదాయముల గురించే గాక, అన్యదేశాక్రమణ భావము కూడదని చెప్పుట విశేషము. ఈ ఉత్తమ సిద్ధాంతమును సైనికులకు తెలియజేయుట రక్షణ సభ్యుని భారతీయ తత్వమునకు నిదర్శనము. "భారతదేశము ఎవరి మీద ఎప్పుడు ఆధిపత్యము ఆశించలేదు. శాంతిసాహచర్యాలనే సిద్ధాంతములనే మన దేశం ఎప్పుడు ప్రసరింపజేసినది." కాబట్టి "తన ఇంట తాను స్వతంత్రముగా నుండి బాహ్యదేశములతో మిత్రభావముతో మెలిగే, భారతదేశమే మీరుకలలు కనవలిసినది." స్వతంత్ర భారతమునకు, దాని సైన్యమున కుండవలసిన ఆదర్శమిదే.

సెన్ మదరాసు రాయ

మదరాసు, అక్టోబరు 9: ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి బి. ఆర్. సెన్‌గారు కూడా తమ మదరాసు ప్రయాణాన్ని విరమించారు. వీరు ఈ లోపే ఇక్కడికి రావలసింది. రాజేంద్రప్రసాద్‌గారు తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటూ, తమ తరపున సెనుగారు మదరాసు రాబోయున్నట్లు తెలియజేశారు.

మద్యనిషేధచట్ట అతిక్రమణ నేరాలు

కమ్మరచేడులో 3రు అరెస్టు

(స్వకీయ విలేఖరి)

ఆదోని, అక్టోబరు 9: ఆలూరు తాలూకా కమ్మరచేడు గ్రామమునందు సారాను నిలువచేసినారను సంగతి తెలిసి, స్థానిక డెప్యూటీ కలెక్టరు, కాంగ్రెసు వారు శ్రీయస్. సత్యనారాయణరావు, డా॥ లక్ష్మీకాంతమ్ గారూ ఆగ్రామం వెళ్లి అవమానించిన యిండ్లను సోదాచేయగా వెయ్యి రూపాయల నిలువగలసారా, దానికిసంబంధించిన సామానులూ దొరికినవి. ఈ సందర్భమున తలారి ముక్కణ్ణి, బస్లణ్ణి, శేషణ్ణి, అను ముగ్గురిని బంధించి ఆదోనికి తీసుకొనివచ్చారు. మద్యపానని షేధచట్టము అమలు జరిపినకారువాత కాంగ్రెసువారు, ఉద్యోగులను సహకారముతో సేరమునుపట్టుకొన్నది యీజిల్లాయందు యదియే మొదటి ప్రయత్నము.

కర్నూలులో 4గురి అరెస్టు

కర్నూలు, అక్టోబర్ 9: స్థానిక ప్రొహిబిషన్ అధికారులు నిన్న ఇవ్వాళ 4 రుని అరెస్టుచేశారు. వీరిలో ఒకరు దేశముడ గ్రామస్థుడు నాగన్నే, అతడు 4 సీసాల సారా నిజాం ఇలాకా నుంచి తెచ్చిదాచుకొన్నాడు. మిగతా ముగ్గురూ తుంగభద్ర అవతలగట్టు నున్నతొడ్రేపాడు గ్రామం వారువారు నిజాంగా బసవాకట్లు తాగి, ముంతలలో తెచ్చుకొంటున్నారు. అప్పుడు వారిని అరెస్టుచేశారు.

కర్నూలునుంచి బస వాపురం రోజూ 100 మంది తాగేందుకు పోతున్నారు.

పట్టణంలోనే దొంగతనంగా సారాను అమ్ముతున్నట్లు పదుంతులున్నవి కాని, ఇంతవరకు ఆచోటు తెలియలేదు. రాత్రిస్టు త్రానుబోతులు వీధులజంట తిరుగుతున్నారు.

ఉద్యోగులకు డిన్నర్ ఉద్బోధనం

మద్యనిషేధ ప్రధానాధికారి ఎ. ఎస్. డబ్ల్యు. డిన్నర్ మొన్నను కలెక్టరు ఆఫీసులో నిషేధం విషయంలో ఉద్యోగుల విధులను గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ నౌకర్లు ఈవిషయంలో పూర్తి సమ్మతముంచి పనిచేయనియెడల ప్రభుత్వ ఉద్దేశం విఫలమవుతుందనీ, ముఖ్యంగా ఎక్సైజు శాఖవారు పనిచేయకపోతే వారు ఉండి ప్రయోజనం లేదన్నారు.

ప్రజలు దొంగ అమ్మకాల విషయం ప్రభుత్వోద్యోగులకు తెలిపి తోడ్పడాలనీ, ప్రభుత్వం ఏర్పాటుచేయదలచిన సంఘాలలో మంచి నడవడిక, పేరుకలిగినవారినే నియమించాలనీ అన్నారు.

తీపికట్లుకు ఉత్తరువున్నప్పే ప్రజలు దుర్వినియోగం చేస్తారనీ ఈ విషయంలో ఆలోచించి ఏదో ఒకటి చేయాలనీ అన్నారు.

గంజాయి చేరవేసున్నవాని అరెస్టు

పల్లిపట్టు (తిరుత్తణి తాలూకా,) అక్టోబరు 9: పల్లిపట్టు పోస్టుపోస్టు ఇన్‌చార్జి పోలీసులు ఎస్. మొహిద్దీన్ సాహెబ్, ఎం. రామయ్య, ఇక్కడికి సమీపంలోని కోనేటంపేట్ గ్రామంలో చంగాగెడ్డి అనే అతడు మైసూరు ఇలాకానుంచి 850 రూపాయల గంజాయిని చేరవేస్తూండగా పట్టుకొని రిమాండులో వుంచారు.

(ఓ. వి.)

వ్యాఖ్యలు - విమర్శలు

ట్రిస్టీ సమస్య

ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం యూరప్‌లో డాన్జిగ్, పోలిష్‌కారిడర్ సమస్యలు ఏర్పడినట్లే, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ట్రిస్టీసమస్య ఏర్పడింది. ఆనాటి సమస్యలు ఎంత క్లిష్టమై తోచినవో, ఈనాటి ట్రిస్టీ సమస్యా అంతే క్లిష్టంగా పరిణమించింది. ఇది ఏడ్రియాటిక్ కోస్తాలో ఇటలీ, యుగోస్లావియాల సరిహద్దున వున్న ప్రధాన పైన రేవుపట్టణం. దీనిపై ఆధిపత్యాన్ని స్థాపించుకోడానికి ఇటలీ, యుగోస్లావియాలు పోటీపడుతున్నవి. ట్రిస్టీ కొన్నిశతాబ్దాల పాటు ఆస్ట్రియా హంగరీ సామ్రాజ్యంలో వుండేది. గత యుద్ధంలో ఈ సామ్రాజ్యం విచ్ఛిన్నమై పోగా, ఈరేవుపట్టణాన్ని మిత్రరాజ్యాలు ఆనాడు తమతో చేరి జర్మనీని ప్రతిఘటించిన ఇటలీకి అప్పగించినవి.

ట్రిస్టీరేవును దాని పరిసర ప్రాంతమైన వెనిటియ జులియాను అంతర్జాతీయ ఆధిపత్యం కిందికి మార్చడానికి అగ్రరాజ్యాలు నిర్ణయించబోతున్నవి. గత యుద్ధానంతరం అంతర్జాతీయ అర్వర్యంకిందికి మార్చిన ప్రాంతాలే నేడు అతి క్లిష్టమైన అంతర్జాతీయ సమస్యలగా పరిణమించినవనే విషయాన్ని వీరు మరచిపోతున్నట్లు కనబడుతుంది.

ట్రిస్టీరేవును ఆగ్నేయ యూరప్‌బండరాజ్యాలకు, మధ్య యూరప్ రాజ్యాలకు కూడా (ఇటలీ, యుగోస్లావియాలతోపాటు) ఉపయోగపడేటట్లు చేయడమే తమఉద్దేశమైనట్లు బ్రిటిష్ విదేశమంత్రి బెవిన్ మొన్న పార్లమెంటు సభలో ప్రసంగించారు. ఈ రేవువిషయంలో బ్రిటిష్ సదుద్దేశాలను ఎవరూ శంకించవలసిన అగత్యంలేదట. ఒకరేవు పట్టణాన్ని ఇన్ని దేశాలకు ఉపయోగపడేటట్లు అంతర్జాతీయపాలన ఏర్పాటు చేయడంలోనే భవిష్య సంఘర్షణకు బీజాలు వున్నవి.

కాబట్టి ఈ రేవుపట్టణాన్ని ఏదో ఒకదేశం కిందనే—యుగోస్లావియా ఆధిపత్యంకిందనే—వుంచడం ఉత్తమం; క్షేమకరం. లేదా, ఆ ప్రాంతప్రజల మనోభీష్టాన్నిబట్టి ఒక నిర్ణయానికి రావడం ధర్మసమ్మతమైనమార్గపద్ధతి.

* * *

చైనా భవిష్యత్తు

ప్రపంచయుద్ధం వచ్చింది; పోయింది. కాని అదృష్టమైనా మాత్రం శాంతికి నోచుకోలేదు. అరని అగ్గివలె అంతర్యుద్ధం సాగుతునే వున్నది. అక్టోబరు 10 చైనాచరిత్రలో అత్యంత శుభప్రదమైన వర్షదినం. చైనా భాగ్యవిధాత సన్‌యట్‌సెన్ అధ్వర్యంకింద రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పడింది. ఆరోజునే నిన్న రిపబ్లికన్ ప్రభుత్వస్థాపన 35-వ వార్షికోత్సవం అనేక సంవత్సరాలపాటు ఒంటరిగా ఏకదీక్షతో జపానుసేనలను ప్రతిఘటించి, విజయాన్ని సాధించిన చైనా అంతరంగిక శాంతిని స్థాపించుకోలేని ధుస్థితిలో పడిపోయింది. కమ్యూనిస్టులకూ, ప్రభుత్వసేనలకూ హోరాహోరీ సంఘర్షణ నేటికీ సాగుతూనే వున్నది.

కాంతియుతమైన సంప్రతింపులద్వారా క్లిష్ట సమస్యలన్నిటినీ పరిష్కరించుకుందామనీ, ప్రజల క్షేమాన్నీ, జాతీయ ఆశయాలనూ ముఖ్యంగా పాటించి ప్రభుత్వంలో పాల్గొనవలసిందనీ. దేశాన్ని ఛిన్నాభిన్నంచేసే పద్ధతులను విరమించవలసిందనీ చాంగ్‌కైషేక్ నిన్న రిపబ్లిక్ వార్షికోత్సవసందర్భంలో కమ్యూనిస్టులకు రేడియోలో ప్రత్యేకవిజ్ఞప్తిచేశాడు. చైనా పాలిటికి చీడపురుగువలె పట్టిన కమ్యూనిస్టులు చాంగ్‌కైషేక్ విజ్ఞప్తిని వినేటట్లులేదు.

పదిరోజులపాటు అంతర్యుద్ధాన్ని విరమించేటట్లు చేసి, రాజీ రాయబారాలు జరపవలసిన వాతనే జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ పైజెప్పిన రేడియో ప్రసంగం చేశాడు.

చైనా కమ్యూనిస్టుల నాజీ ధోరణి

షాంగై, అక్టోబరు 10: చైనాజాతీయ ప్రభుత్వముతో రాజీ వ్యవహారమును మాట్లాడుటకై చైనా కమ్యూనిస్టుప్రభుత్వపక్షముగ రాయబారిగా ఉండి మాట్లాడుచుండిన జనరలు చూ ఎన్‌లయి గారు అమెరికను మధ్యవర్తియగు జార్జిమార్షలుగారికి యీలా తెలియచేశారు.

చైనాలోని ఉభయపక్షముల పోరాటమును విరమించుటను ఏమరపులు నిర్ణయం కావలెనో మాట్లాడుటకు తిరిగి సంప్రతింపులను సాగించుటకు మేము సిద్ధముగానే ఉన్నాము. కాని యీ యుద్ధవిరామసంప్రతింపులకోసం 10 రోజులు తాత్కాలికంగా పోరాటమును నిలిపివేయవలనే మరతుమాత్రము నేను అంగీకరింపను. చైనాప్రభుత్వసేనలు హిల్లాంమీదకు దండయాత్రను సాగించకుండా వాయిదా నిర్ణయం లేకుండా ఆపివేసినట్లతే సంప్రతింపులకు మేము రాగలము. కమ్యూనిస్టులు తమ సంకల్పమును సదుద్దేశమును వెల్లడించుటకై, సూచన చేయడమైనది.

పండిట్ జవహర్లాల్ నెహ్రూ అభినందన సందేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 9: పండిట్ జవహర్లాల్ నెహ్రూ చైనా రిపబ్లిక్ యొక్క 35 జన్మదినోత్సవ సందర్భాన రిపబ్లిక్కును అభినందిస్తూ ఇక్కడి చైనీయ కమీషనరు కార్యాలయంలో కార్యదర్శిగా ఉన్న ఎస్. హెచ్. షి గారికి ఈ సందేశం పంపారు: చైనా రిపబ్లిక్ యొక్క జన్మదినోత్సవ సందర్భాన మీకును మీద్వారా మీ ప్రభుత్వమునకును భారత ప్రభుత్వముయొక్కయూ, ప్రజలయొక్కయూ అభినందనలను అందజేస్తున్నాను. ఇది నాకు అత్యంతమూ ముదావహమైన విషయం. ఆధునిక భారతదేశము ఉభయ దేశాల మధ్య అనాదినుంచి ఏర్పడి ఉన్న మన పురాతన బాంధవ్యమును అమూల్యముగా పరిగణిస్తున్నది. ఈచిర పురాతన బాంధవ్యమును అమూల్యముగా పరిగణిస్తున్నది. ఈచిర పురాతన బాంధవ్యమును మరింత దృఢమొనర్చుకొనగోరుచున్నది. మనమందరము సన్నిహితమైత్రితో కలిసికట్టుగా పురోగమించి, శాశ్వతమైన శాంతి సౌభాగ్య సుఖములనందుకోగలమని ఆశిస్తున్నాను."

దీనికి షిగారిలా సమాధాన మిచ్చారు:- చైనా రిపబ్లిక్కుయొక్క జన్మదినోత్సవ సందర్భాన మీరు భారతీయ ప్రభుత్వముయొక్కయు ప్రజలయొక్కయు తరఫున అభినందనలు పంపినందుకు నేను చాలా కృతజ్ఞుణ్ణి. చైనా ప్రభుత్వమున్నూ ప్రజలన్నూ మీరుపంపిన శుభసందేశమును హృదయపూర్వకముగా ప్రశంసిస్తున్నారు. చైనా, భారతదేశములు ప్రపంచమున కంతకు అత్యధిక జనాభాగల దేశములు అయియుండడంవల్ల, మానవజాతిని గమ్యస్థానమునకు చేర్చుటలో మన దేశములు రెండు ప్రముఖ పాత్ర వహించగలవనుట నిస్సంశయము. గాఢతమమైన మన సన్నిహిత మైత్రి, ప్రపంచమందు శాంతి సౌభాగ్య సుఖములను చిరస్థాయిగా నెలకొల్పుటకు అత్యంతము తోడ్పడగలదని నిస్సందేహముగా విశ్వసిస్తున్నాను.

గ్రీసులో పోరాటం

(1 వ పేజి తరువాయి)

మధ్యప్రాచ్యములో బ్రిటిష్ సర్వసేనాధిపతిగా నున్న సర్ మైల్స్ డెంప్సీగారు యిప్పుడు గ్రీసులో ఉన్నారు. శుక్రవారం నాడు లండనుకు చేరవచ్చారు. గ్రీసు వ్యవహార పరిస్థితులనుగూర్చి డెంప్సీగారు గ్రీస మంత్రులతో మాట్లాడిన పిమ్మట డెంప్సీగారిద్వారా బ్రిటిష్ ప్రభుత్వం సంగతిసందర్భములను తెలిసికొన్న పిమ్మట గ్రీసుకు ఆయుధములను బ్రిటిషు వారు సప్లయి చేసేదీ లేనిదీ తెలియజేయుదునను. ఉత్తరగ్రీసులో సెలోనికాలో గ్రీకు సేనలను బ్రిటిషు సైనికాధికారులు తర్ఫీదు చేస్తున్నారు. గ్రీసురాజు సెలోనికాపోవుచున్నాడు. గ్రీసురాజుతో కలిసి సర్ మైల్స్ డెంప్సీగారు విందారగించిరి. ఇచటి బ్రిటిష్ మిలిటరీ ఆఫీసర్లతోకూడా డెంప్సీగారు మాటలాడిరి.

నేడు బ్రిటిషు పార్లమెంటులో కామన్సుసభలో కార్మికపక్ష సభ్యుడగు విలియం వార్బీగారి ప్రశ్నకు సమాధానంగా హెక్టరు మాక్నీల్ గారు జవాబుచెప్పుయిలా అన్నారు.

గ్రీసులో ప్రభుత్వపక్షమున పోరాడుటకు బ్రిటిషుసేనలు ఎప్పుడూ ఉపయోగింపబడలేదు. ఇని ముందెప్పుడూ ఉపయోగింపబడవు.

గ్రీసులోని బ్రిటిషు సేనలను గ్రీసునుండి తొలగించుట మంచిది కాదా యని వార్బీగారు ప్రశ్నించిరి. అందుకు మాక్నీల్ గారు యిలా అన్నారు.

గ్రీసులో బ్రిటిషు సేనలు అచటి వ్యవహారములలో జోక్యం కల్పించుకొనడం వాంఛనీయం కాదు. కాని అచట దేశమధ్యంలోగ్రామీణప్రజా సంక్షోభంజరుగుతూ ఉండడంకూడా వాంఛనీయం కాదు.

రాజకీయ ఆర్థిక అస్వస్థతయే అశాంతికి హేతువు

పారిస్ శాంతి సభలో భారత ప్రతినిధి ప్రసంగం

పారిస్, అక్టోబరు 9: ప్రపంచములో దురాక్రమణ ప్రమాదానికి ఆస్కారం లేకుండా చేయవలెననీ, శాశ్వతశాంతి ప్రతిష్ఠాపనకు స్థిరసంకల్పముతో కృషి చేయవలెననియూ, భారతదేశము నేటి శాంతిసమావేశములో విజ్ఞప్తిచేసింది. ఇటలీ సంధిపత్రం విషయమై నేటితో చర్చ సమాప్తమౌతుంది. భారతీయ ప్రతినిధి సర్ సామ్యూల్ రంగనాథన్‌గారు ఉపన్యసిస్తూ, రాజకీయ ఆర్థిక అస్వస్థతలే అశాంతికి హేతువులనీ, ఈ రెండు విధముల అస్వస్థతలను తొలగించనిదే ప్రపంచమందు శాంతి చిరస్థాయిగా ఉండజాలదనీ, అన్నారు.

వలసరాజ్యాల విషయమై ప్రస్తావిస్తూ సర్ సామ్యూల్‌గారు అన్నారు.

ఆఫ్రికా ప్రజలు స్వతంత్రులై ఉండవలెననీ, వారికి తమ ఇష్టప్రకారం ప్రభుత్వమును ఎన్నుకొనేందుకు సంపూర్ణమైన స్వేచ్ఛ వుండవలెననీ మేము తొలగడనే విశ్వాసముగా ప్రకటించియున్నాము. ట్రస్టీషిప్ విషయమై ప్రసంగిస్తూ, గవర్నరుకు అపరిమితమైన అధికారములిస్తకూడదనీ, ట్రస్టీ చట్టము భగ్నము కాకుండా సంరక్షించడానికి ఎంత అధికారం అవసరం ఆవుతుందో అంత మాత్రమే ఇవ్వవలెననీ రంగనాథన్ గారు అన్నారు.

రష్యాప్రతినిధి రంగాంగ మంత్రి వియాచెస్లావ్ మాలటోవ్ ట్రిస్టీ విషయమై మాట్లాడుతూ, ఫ్రెంచి ప్రతిపాదనలల్లో గవర్నరుకు విస్తారమైన అధికారములు సంక్రమించగలవనీ, ట్రిస్టీ పరిపాలన ప్రజాతంత్ర పద్ధతిన జరగాలని అగ్రరాజ్యాలు కోరించిన సర్దుబాటికి ఇది వ్యతిరేకమనీ ఉద్ఘాటించాడు. ట్రిస్టీ ప్రజలు పరాయి గవర్నరుయొక్క సరిపడ అధికారాలకు సరి అవుతారని, పేరుకు అంతర్జాతీయ ప్రదేశమే అయినా వాస్తవానికి ఇంగ్లండు అమెరికాసేనల యాజమాన్యంకిందనే ఉండవలసి వస్తుందనీ, అన్నాడు.

నార్వే ప్రతినిధి అయిన హెచ్. ఎమ్. లాంజ్ ఉపన్యసిస్తూ, ట్రిస్టీకి ఇతోధిక స్వాతంత్ర్య మివ్వాలనే తమ అభిలాష అయినప్పటికీ మెజారిటీ ప్రతిపాదనలనే తాము బలపరుస్తామన్నారు.

ఢిల్లీ రాయబారాలు

(1 వ పేజి తరువాయి)

ఇక్కడి శాసనసభల ఎన్నికల ఫలితాల నాధారంగా ముస్లిం లీగు ప్రాతినిధ్య స్థాయిని గుర్తించాలని జిన్నాగారి పట్టుదల. ఇదొక సమస్య. ఇక రెండవది మంత్రివర్గంలో ముస్లింలీగ్ ప్రతినిధుల స్థాయి. మొత్తం మంత్రివర్గంలో పద్నాలుగు రున్నారు. లీగ్ ప్రతినిధులు అయిదుగురు మంత్రులే ఉంటారు. కనుక వీరు ఎప్పటికీ అల్పసంఖ్యాక వర్గంలోనే ఉంటారు. ఇందుకు సంబంధించిన సందేహాలు కొన్ని నివృత్తి కావాలి.

ఈ రెండు సమస్యలనూ పరిష్కారం చేయడానికి విశ్వప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి. రేపల్లా కూడా జరుగుతవి.

ఇవాళ జిన్నా-జవహర్‌లాల్ తృతీయ సమావేశం జరుగుతుందని అందరూ అనుకున్నారు కాని జరగలేదు. రేపు జరగగలదని ఆశిస్తున్నారు. ఉభయులూ సమావేశ పరచడానికి భోపాల్ నవాబుగారు తాయత్నపడుతూ ఉన్నారు.

ఈ సమావేశం జరిగితే రేపు లీగ్ కార్యకర్తల సమావేశమైనప్పుడు ఒక నిర్ణయం చేయడానికి వీలవుతుంది.

పండిట్ నెహ్రూకు ఇవాళంతా ప్రభుత్వ కార్యకలాపంతోనే సరిపోయింది. మంత్రివర్గ సమావేశం దీర్ఘంగా జరిగింది. ఆ తరువాత పరిహద్దు గవర్నరుతో తన పరిహద్దు ప్రాంత పర్యటనం గురించి చర్చించారు.

పరిహద్దు గవర్నర్ సర్. జోఫ్ కేరో ఇవాళ పెషావర్‌నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడకు బయలుదేరడానికి పూర్వం వీరు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారిని, ఖాన్ సాహెబ్ ఇంటివద్ద కలుసుకున్నారు. పరిహద్దు గవర్నరు గఫార్ ఖాన్‌గారిని కలుసుకోవడానికిదే మొదటిసారి.

ఆంధ్రమహిళా రాజకీయపాఠశాల

మద్రాసు, అక్టోబరు 10: ఆంధ్ర రాష్ట్ర మహిళా రాజకీయ పాఠశాలకు గోవిందప్పనాయకుపేటి 215వ నంబరు భవనంలో ఆచార్యరంగాగారు 11-వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

దీపావళికి చక్కెర

దీపావళి పండుగకై హిందువులకు 1 వ గ్రూపువారికి ½ వీశ, యితరగ్రూపులకు ¼ వీశ అదనంగా చక్కెర యివ్వకలేనని సిటీ రేషనింగు ఆఫీసరు ఉత్తరువు చేసెను.



ఆరోగ్య నియమము 4

మీ పూపిరి తిత్తులు ఎంత బలంగా వున్నవి?



మీ ఆరోగ్యమూ, పుత్సాహమూ అంతా మీకువుండే బలమైన పూపిరి తిత్తులమీదనే ముఖ్యంగా ఆధారపడివున్నది. కాని మనకు వుండే అత్యంత దృఢమైన పూపిరితిత్తులు కూడ దగ్గుయొక్క తీక్షణాన్ని తట్టుకొనలేవు. దగ్గును అశ్రద్ధ చేయుటవలన పూపిరి తిత్తులు దుర్బలత్వం చెంది చివరకు ప్రమాదమైన వ్యాధిపాలు కాగలవు.

దగ్గువల్ల బాధకలగనుండా గ్లిక్కోడిన్ టెల్స్ వసాకా పుచ్చుకొనండి. వ్యాధి మూలస్థానాన్ని నాశనంచేసి, క్రమనివారణ చేసి, దగ్గును సంపూర్ణంగా తొలగించుటకు సహాయపడుతుంది. పుత్రమమైనదని రుజువు చేయబడిన ఈ ఔషధమును డాక్టర్లు విరివిగా వాడటమే కాక సిఫార్సులు కూడచేస్తున్నారు.

ప్రమాదకరమైన దగ్గు లక్షణాలున్నప్పుడు మీ డాక్టరు సలహా పుచ్చుకొనండి.

గ్లిక్కోడిన్ టెల్స్ వసాకా
AL. 433
అలంబిక్ కెమికల్ వర్క్స్ లిమిటెడ్, బరోడా

పుష్పము మీ అదృష్టమును తెలుపును

ఏదైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరును రూ 1-4-0 కు (తపాలా కర్చులు ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభ నష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా జోస్యపు నిజాయితీ మీకు ఋజువు కాగలదు. 6(2-70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)

GLASGOW PRINTING CO.,
HOWRAH
PICTURES and CALENDARS
WE ARE AGAIN AT YOUR SERVICE
WANTED AGENTS ALL OVER INDIA

"అమాత్యప్రకటనకు సర్ బి. ఎన్. రావుగారు తప్పుడు అర్థం తీశారు"

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ఖండన

మద్రాసు, అక్టోబరు 9:

"అమాత్య ప్రకటనలో సూచింపబడిన రాష్ట్రాలు అన్న శబ్దానికి పాతరాష్ట్రాలని అర్థం చెప్పడం కాలప్రభావాన్ని గుర్తించకపోవడమే అవుతుంది. రాష్ట్రమంటే రాజ్యాంగ పరిషత్తువారు నిర్ణయించే రాష్ట్రాలేనని అర్థం చెప్పవలసి ఉంటుంది." అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించి రావుగారి సూచనలపై అభిప్రాయం అడగ్గా చెప్పారు. విశ్వనాథంగారి అభిప్రాయం ఈవిధంగా ఉంది.

"మీ పత్రికలో ప్రచురించింది చూశాను. రాజ్యాంగ పరిషత్తు సమావేశం గాకపూర్వమే ఇటువంటిపద్ధతి సూచించటానికి బి. ఎన్. రావుగారికి ఆగత్యము ఏమి వచ్చిందో నాకు కనిపించదు. వీరిని సలహా అడిగినపుడు ఏ ఏ దేశములో ఎలా ఉన్నదో, వ్యాఖ్యానసహితంగా చెప్పవచ్చుగాని, అడగనిదే ఇలా ఇలా ఉండని చెప్పడములో సందర్భశుద్ధి ఏమీ లేదు.

వీరి మనస్సులో శాసనంలో ఉన్నటువంటి భావానకు అర్థము చెప్పడమే తప్ప, రాజ్యాంగ పరిషత్తుయొక్క కార్యక్రమము ఒక నూతనమైన శాసనాన్ని, నూతనమైన రాజ్యాంగ పద్ధతిని నిర్మాణంచెయ్యడంకోసం పుట్టిందనీ, ఆనూతన నిర్మాణంలో ఎలా ఉండవలసినదీ, అట్టిది నిర్ణయించడము, స్వతంత్ర పిపాసకు అనుగుణ్యంగా వికాసంపొందే మోస్తరుగా కార్యక్రమము నడిపించడము అనేటటువంటి భావము ఈయనకు ఎక్కడా ఉన్నట్టుకనిపించదు.

ఈయన ఇన్నాళ్లూ ఉద్యోగస్థుడు. రాజకీయ వేత్త కాడు. ఈ విధంగా భాషాప్రయుక్త రాష్ట్రాలనుగూర్చి ఆయన చెప్పడం ఆశ్చర్యంగానే కనిపిస్తుందని చెప్పక తప్పదు. అమాత్య ప్రకటనను తప్పు అర్థం చేసుకున్నాడు. దేశములోంచి కొన్ని రాష్ట్రాలు విడిపడ్డానికి అవకాశముంది అన్నటువంటి సూత్రాన్నిబట్టి ఈయన చేసినటువంటి అర్థము కొత్తరాష్ట్రాలు ఈ రాజ్యాంగ పరిషత్తువారు నిర్మించే అవకాశము లేవనిన్నీ రానురాను చెయ్యకచ్చునని అర్థమతీశాడు. ఇది కేవలము పొరపాటు.

జరిగిన వ్యవహారము ఏమిటంటే-ఇపుడు ఉన్న రాష్ట్రాలలోంచి ఈ ఈ రాజ్యాంగ పరిషత్తును నిర్మాణం తేశారు. ఈ రాజ్యాంగ పరిషత్తువారు నిర్ణయించే ప్రణాళికనుబట్టి కొత్త ఎన్నికలు జరగాలి. ఆ తర్వాత రాష్ట్రాలు యూనియనులో నుంచి విడిపడ్డమూ, మానడమూ అనే నిశ్చయము చేసుకొనే అవకాశం ఉంది.

ప్ర: మే 16 అమాత్య ప్రకటనకు మీరు అర్థం ఏవిధంగా చెబుతారు?

స: నూతన రాజ్యాంగము అంటే నూతనమైన రాష్ట్రాలతో చేరినటువంటిదని కాని, పాతరాష్ట్రాలతో నూతనరాజ్యాంగమని కాదు. ఈ పరిషత్తువారు నూతన రాష్ట్రాలు నిర్మిస్తారు. ఆ రాష్ట్రాలలో అనేక పద్ధతులను నిర్ణయం చేస్తారు. నిర్ణయంచేసిన తరువాతనే ఎన్నికలు జరుగుతయి.

ఎంతచెప్పినా ఎ. బి. సి. అనే వర్గ విభజనకు అభ్యంతరము చెప్పుచున్నా, ఇక్కడ 'ఏ' లోగాని, 'బి' లో గాని, 'సి' లో గాని ఉన్నటువంటి పూర్వపు రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా విభజన చెయ్యడానికి అమాత్య ప్రకటన అడ్డు వస్తుందని చెప్పడము చాల అసందర్భము.

ఒకవేళ ఈ భాషాప్రయుక్తంగా దేశమును విభజించడములో ఎ. బి. సి. డివిజనులుకూడా అడ్డువస్తే వచ్చినా కూడా సవరించుకోవాలి. సవరించుకొనే హక్కు రాజ్యాంగపరిషత్తుకు ఉన్నది. ఆ మాత్రపు హక్కు గూడా లేనిది అది పరిషత్తే అవుతుంది, కాని రాజ్యాంగ పరిషత్తు కాకేరదు.

అంతటితో ఆయన ఊరకోక, భాషాప్రయుక్త విభజనవాదులకు తన స్వీయాభిప్రాయమును తెలుపుతూ ఒక సలహా ఇచ్చాడు. వివిధ రాష్ట్రాలు చేస్తే ఆరికంగా అనర్థము వస్తుందని. ఈయన 25 సంవత్సరాల క్రిందట ఇటువంటి అర్థము ఇస్తే బాగుండేదేమో.

కాల ప్రవాహము చాలా అయిపోయింది. దేశంలో భావాలు నూతనమైనటువంటి రూపు చెందయి. దేశము యొక్క రూపు మారడానికి సిద్ధంగా ఉన్నది.

ఈ సమయంలో ఈయన అకస్మాత్తుగా లేచి, పూర్వకాలపు సంగతులు, తాను ఏవో నూతనంగా కనిపెట్టిపెట్టినటుల రాజ్యాంగ పరిషత్సభ్యులకు సూచిస్తామని సూచించడము మాత్రము చాలా ఆశ్చర్యంగా ఉంది.

ప్ర:-చెన్నరాజధానిమాట ఏమిటి?

స:-అందులో ఈయన చెన్నరాజధానినే ఉదాహరణగా తీసుకున్నాడు. ఈయనచేసిన సూచన 1927 లో చేస్తే బాగుండేది. ఎందువల్లనంటే అప్పుడు లెజిస్లేటివ్ కౌన్సిలులో ఆంధ్రరాష్ట్రము గా వాళ్లి అని తీర్మానించారు. అప్పుడు చెయ్యవలసిన సలహా ఇప్పుడు ఈయన చేస్తున్నాడు ఎందుచేత? అప్పుడు కొత్త సంస్కరణలకు సైమను కమిషను ఏర్పాటుజరిగింది వారి ఆలోచనకు దీన్ని అప్పుడు ఆయన చెబితే బాగుండేది. కాని, ఇప్పుడు రాజ్యాంగ ప్రణాళికే మారిపోయింది. దేశము యొక్క స్వాతంత్ర్యము దేశీయ ప్రజల్లోకి ఒకవిధంగా వచ్చేసింది. ఈదేశంలో తమ యొక్క సంస్కృతిని బట్టి, భాషనుబట్టి రాష్ట్రాలు విభజించేందుకుఒప్పుకున్నారు. ఇదే కాంగ్రెసు సూత్రములో ఇప్పటికి 25 సంవత్సరములై ఉన్నది. ఆచరణలో కూడా కాంగ్రెసు విధానమంతాకూడా ఇలాగే జరుగుతోంది. ఇప్పుడు తిరిగిన్నీ 25 సంవత్సరాలక్రితం ఉండే పద్ధతిలోకి మన్నిపొమ్మని ఈయన సలహాఇవ్వడం కేవలము సాహసం.

రావుగారు అంతేగాక ఆస్ట్రియా, హంగెరీ, ఐర్లండు చరిత్రనుగూడా మనకు చెబుతున్నారు. మనదేశస్థులు గూడా చాలామంది ఇటువంటి చరిత్రలు చదువుకొన్నవారే వీరుచెప్పిన చరిత్రలో ఆస్ట్రియా, హంగేరి, ఐర్లండులలో శాంతి నెలకొన్నట్టుగాని, వివిధ సంస్కృతులు కల్గినట్టివారికి భేదాభిప్రాయాలు పోవడము గాని జరగలేదు. అవి బాగుండక పోవడం వల్లనే ఈ నూతనమైన పద్ధతి దేశంలో చెయ్యవలసిదని రాజకీయ శాస్త్రజ్ఞులు యావన్మందినీన్నికూడా ఒప్పుకున్నారు. రావుగారు చెప్పినదాంట్లో దూరదృష్టి లేకపోవడమే కాకుండా ఒకప్రమాదం కూడా కనిపిస్తున్నది.

ఒకే గవర్నరు ఉన్నటువంటి స్థలాల్లో రెండురాష్ట్రాలు ఇమిడి ఉండటం అల్లాగే, ఆ పద్ధతిఅనే ఒక రాష్ట్రంలో ఉన్నటువంటి ముసల్మానులు కాని లేకపోతే కొండజాతులు కాని, ఇతర సంస్కృతుల వారుకాని, తిరిగి ఈ విధంగానే ఉపరాష్ట్రాలుగా విడిగా యుండవచ్చును. అని గూడా చెబుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఒక కొత్త పాకిస్తాను తమిళ రాష్ట్రంలో ఒక పాకిస్తాను, పాకిస్తానులో ఒక కొండజాతిస్తానం ఉండవచ్చునని వారి యొక్క సూచనలవల్ల అర్థం అవుతున్నది.

ఈయన ఇంతబాధమనస్సులో ఎందుకు పొందవలసివచ్చిందో అర్థము కావడంలేదు. రాజ్యాంగపరిషత్తు సమావేశము కాలేదు. భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన విషయమై ఇదమిద్ధమని తీర్మానం ప్రతిపాదించలేదు. ఇటువంటి ప్రతిపాదనకు ఉండే ఆటంకాల విషయమై వీరిని సలహా అడగలేదు. అడగకుండానే వీరు ఇటువంటి గొప్ప సూచనలు ఎందుకు వ్రాయవలసివచ్చిందో తెలియదుకాని, వారి మనస్సులో ఉన్నటువంటి విజ్ఞానాన్ని వెలిబుచ్చడముకోసము వ్రాసి ఉంటారు. అంతకుతప్ప దేశము యొక్క అభ్యుదయముకాని దేశములో ఉన్నటువంటి భాషాసంస్కృతుల మేలుగాని వీరు గమనించినట్లులేదు. అందువల్ల భాషాసంస్కృతుల పోషణకోరినటువంటి వారంతా వీరిసూచనలను పట్టించుకొనవద్దని నామనవి.

ఇదివరకు యావన్మంది ఒప్పుకున్న పద్ధతిన భాషాప్రయుక్తంగా దేశములో రాష్ట్రాలు రాజ్యాంగపరిషత్తువారు పూనుకొంటారని నావిశ్వాసము. వారు వ్రాసే ప్రణాళికలో రాష్ట్రము అనగా నూతనంగా ఈపద్ధతిని నిర్మింపబడిన రాష్ట్రాలేనని అర్థం వస్తుంది కాని, ఇప్పటిపరిస్థితులలో ఉన్నటువంటిరాష్ట్రాలుకాదుఅని ముఖ్యంగా గ్రహించవలసి ఉంటుంది. రాష్ట్రాలు కలిసి ఉండవలసివచ్చినా, విడివడి యుండవలసివచ్చినా అనే అమాత్యప్రకటన అర్థము గూడా రాజ్యాంగపరిషత్తువారు నిర్ణయముచేసే రాష్ట్రాలుకాదని చెప్పి భావయొక్క సహజమైన అర్థము తెలియుచున్నవారు అందరుగూడు అంగీకరించవలసి ఉంటుంది."

స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మం

ఎన్. జి. రంగా ప్రభృతుల సానుతాపప్రకటనలు

గూడవల్లి రామబ్రహ్మంగారు మరణించారన్న వార్త తెలుగుదేశమంతటినీ కలత పెట్టింది. రామబ్రహ్మంగారి దేశభక్తీ, జాతీయాభిమానం, కళాభిరుచీ ఎరిగిన వారసేకులు సానుతాప ప్రకటనలూ సానుభూతి సభలూ చేస్తున్నారు. ఈ దినపత్రికలు కొన్ని వృత్తాంతాలు ప్రచురిస్తున్నాము.

ఎన్. జి. రంగా గారు ఈ ప్రకటన చేశారు: రామబ్రహ్మంగారు ఇంత చిన్న వయస్సులో మరణించుట ఆంధ్రానికి కంతో నష్టం. వారు రైతుబిడ్డలు. రైతాంగం అంటేవారికంతో ప్రేమ. 1931 లో ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘములను స్థాపించుటకు వారు నాకెంతో సాయంచేశారు. ఆనాటివారి ఉపన్యాసం వారి రైతు హృదయాన్ని ప్రతిబింబించింది. ఆ నాడే జమీందారీ పాలన పోవాలని తీర్మానించాం. ఆ పిమ్మట వారికి కొందరు జమీందార్లతో స్నేహమేర్పడినా, తమ 'రైతుబిడ్డ' అనే ఫిల్మ్ ద్వారా జమీందారీ పెత్తనంపై వారికిగల వ్యతిరేకతను వెల్లడించారు.

'మాలపిల్ల' 'రైతుబిడ్డ' ఫిల్ములు తీసి హరిజనులకు, రైతులకు ఫిల్ము ప్రపంచంలో బలం కలిగించడమే కాకుండా తోటి నిర్మాతలకొక నూతన ధోరణి సూచించారు.

పత్రికా సంపాదకులుగా కూడా వారు కొత్త తెన్నులతొక్కారు.

విదేశవస్తు బహిష్కారం, సత్యాగ్రహోద్యమములను ఎంతగానో ప్రోత్సహించారు.

ఆయన లాగ చక్కగా మాటలు చెప్పేవారూ సుహృదయులూ, ఆనందం కలిగించే స్నేహితులూ బహు అరుదుగా ఉన్నారు. నాకు ఎంతోగా కావలసిన మిత్రరత్నం ఇంతలో మాయమగుట కెంతో విచారిస్తున్నాను.

ఉయ్యూరు కూచూరరాజా రంగయ్యప్పారావుగారి ట్లా ఒక ప్రకటన చేశారు రామబ్రహ్మముగారు దివంగతులై రన్న పినుడువార్త పత్రికలలో చూసి స్నేహితుల మందరం నిర్విణ్ణులమైనాము. రామబ్రహ్మముగారి నిర్యాణమువలన ఆంధ్ర దేశము అవిరతోత్సాహి యగు కళాభిలాషిని, దేశభక్తుని కోల్పోయినది. ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు తీరని దుఃఖము కలిగినది. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక.

సానుభూతి సభ

అవనిగడ్డలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు పౌరస్వత్వి కళాశాలవారు కె. వెంకట్రామయ్యగారి అధ్యక్షతను, సభ జరిపి, గూడవల్లి రామబ్రహ్మంగారి అకాల మరణానికి చింతిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియచేశారు.

రామబ్రహ్మంగారి జీవిత విశేషాలను గురించీ కళాసేవనుగురించీ కొసరాజు అమ్మయ్య, ఎ. యస్. ఆర్. కృష్ణ, సుంకర సత్యనారాయణ, కె. వి. సుబ్బయ్యగార్లు ఉపన్యసించారు.

స్మారక చిహ్నస్థాపనకు తీర్మానం

విజయనగరం హరిజన కళాభిమానులు ఈ రవివేదీన శ్రీరామ ఆదిఆంధ్ర ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలులో ఎ. ఎ. ఆర్. మూర్తిగారి అధ్యక్షతను సభ జరిపారు. స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మంగారి అకాలమరణానికి చింతిస్తూ, వారు చిత్రకళకూ, హరిజనులకూ చేసిన సేవను సంస్తుతిస్తూ, అధ్యక్షులు, జి. తమ్మయ్యనాయుడు, జి. ఎ. స్వామి, కనకలింగేశ్వర రావుగారూ మాట్లాడారు. రామబ్రహ్మంగారి కుటుంబానికి తమ సానుభూతి తెలుపుతూనూ, ఆయన ఆత్మకు శాంతి ప్రసాదించవలెనని భగవంతుని ప్రార్థిస్తూనూ తీర్మానంచేశారు.

• రామబ్రహ్మంగారి పేరట, ఆయన స్మారకచిహ్నంగా ఇక్కడ 'సారిరామ మందిరం' ఒక దానిని నిర్మించాలనీ, ఇందుకై నిధిసేకరించాలనీ తీర్మానించి ఈపని నిర్వహణకు జి. ఎ. స్వామి, ఆచార్యద్వారం వెంకటస్వామినాయుడు, ఎ. ఎ. ఆర్. మూర్తిగార్లను కన్వీనర్లుగా ఎన్నుకొన్నారు. ఒ. వి.

సూళ్ళూరుపేటలో హిందూ-ముస్లిం పఠనమందిరము

సూళ్ళూరుపేట, అక్టోబర్ 5: 1935 లో స్థాపించబడి కొంతకాలము జరిగి ఆపివేయబడిన హిందూ-ముస్లిం పఠనమందిరము నేటిదినం ఉదయం పునరుద్ధరించబడినది.

జాంబక్‌నువాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు

ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు

బాధకల్గించు పాదములకు, వాచిన చీలమండలకు జాంబక్‌తోసాటి వేరొకటి లేదు. అనదినము దీనితో చీలమండ క్రింద, అరికాళ్లకు, వ్రేళ్లవడమ మర్దనచేయుడు జాంబక్‌లోని పరిశుభ్రమైన మూలికా తైలములుచర్మంలోనికి సులభ్యమంటను త్వరలో తగ్గించును. కాయలను పోగొట్టును, పసర్లను మాన్పును తిగ్గి సుఖమును పొందుడురు.

ఏజంట్లు:—
మెసర్సు దాదా అండ్ కో.,
పి. టి., మదరాసు.
ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.

ZAM-BUK
జంతువులక్రొవ్వుకలియనిది.

DISPOSALS
(SECTION ECS OF 2ND CATALOGUE)
The last date for receipt of the tenders has been extended to October 15, 1946.
DIRECTORATE GENERAL OF DISPOSALS, SHAHJEHAN ROAD, NEW DELHI.
AC 148

A quick remedy for FILARIA
ARSENO-TYPHOID
బోదసంబంధమైన వ్యాధులకు ప్రసిద్ధ చికిత్స.
1928 నుండి యిది అద్వితీయముగా గుణమిచ్చుచున్నది.
CALCUTTA CLINICAL RESEARCH ASSN. Ltd., 6, chowringhee Rd, Calcutta.
Branch: SITABALDI, NAGPUR.

Phone: 5078. మేము తయారుచేయుదుము. Tele: STRAINERS.
ఆయిల్ యెక్సుపెల్లర్లు
సోలక్ స్టాండర్డు, ఆకోడర్సుక్ టైపులు నాణ్యమైనవి. ఖరీదులో చౌక. మరియు అన్ని రకాల యెక్సుపెల్లర్లకు విడిభాగములు గూడ దొరకును.
ఉచితపు క్యాటలాగుకు వ్రాయుడు.
THE PUNJAB OIL EXPELLER Co.
Brandreth Road, Lahore. 5(2-112)

రూ. 5000 - బహుమతి
"ఆటోజెన్" (విటమిన్ టానిక్కు) 24 గంటలలో జీవశక్తినీ, బలాన్నీ అద్భుతంగా పెంపొందించును. దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు తేలికగా కన్పింతురు. శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అపరిశుద్ధ రక్తము, చర్మవ్యాధి, నిరుత్సాహము, నిద్రాశూన్యత—వీటిలో దేనివల్ల బాధపడుచున్నను ఇంగ్లండులో కూపర్ లేబరేటరీ లిమిటెడ్ వారిచే కనిపెట్టబడి, ప్రొఫెసర్ ఏ. సి. పార్కర్‌గారి స్వంత అజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెన్ (టానిక్కు)మీకు క్రొత్త ఆశను కలిగించును. మంచి ముఖము, మాంసలపుష్టీ, రక్తసమృద్ధీ, ఎముకపుష్టిలేని లక్షలకొలది మాతభాగ్యులకు, యిది దైవదత్తమైన మహావరముగా పనిచేసినది. ఆటోజెన్ వుపయోగించడంవల్ల నీస్వరూపంలో ఆకస్మికమైన మార్పును చూడగలవు. ఇది ముఖలావణ్యమును పెంచి, తూకమును హెచ్చించి, నేత్రములలో క్రొత్త కాంతిని నెలకొల్పి, చెక్కిళ్లలోనూ, పెదవులలోనూ గులాబిరంగును చేకూర్చును. అతి దుర్బలుండుకూడా అనుదినమూ 1 పౌను వెన్నను తిని అరిగించుకొనుటకు తగినంత ఆకలిని పెంపొందించును. గొప్పశాస్త్రవేత్తలు అనుభవశాలులైన వైద్యులూ, యీ ఔషధప్రభావమునకు ముగ్ధులైనారు. దీన్ని పుచ్చుకొన్న శతవృద్ధు యువకుడైనాడు. నీవు మరీ సన్నగావుంటే యిది పుచ్చుకొనుట మొదలుపెట్టిన వారమురోజులలో నీ తూకము 5 నుండి 10 పౌనుల వరకు పెరుగును. పురుషులమై నవ నవలాడే నీ చిన్ననాటి చర్మసౌకుమార్యమును సంపాదించగలవు. వెంటనే 'ఆటోజెన్' సేవించుట ఆరంభించి, బలిష్ఠుడవై ఆరోగ్యశాలివై యువకుడవై శతాయువుకమ్ము.

'ఆటోజెన్' సామర్థ్యాన్ని బలపరుస్తూ యివ్వబడిన యోగ్యతాపత్రికలు, అసత్యములని ఋజువుపరచువారికి రూ 5,000 బహుమతి యివ్వబడును. పుచ్చుకోవలసిన పద్ధతులతో కూడా సీసా 1 కి వెల రూ 5 మాత్రమే. (ప్యాకింగు, తపాలా ఖర్చులు ప్రత్యేకము) ఆర్డరు పంపునపుడు అంగ్లములో మీ పేరు, చిరునామా స్పష్టముగా పెద్ద అక్షరములతో విడిగా వ్రాయుడు.

పెద్ద కమిస్టులందరి వద్దను, స్టోరులలోను దొరకును.

గమనిక:—ఏకారణము వల్లనైనా, మీ కెమిస్టు, "ఆటోజెన్" మీకు అందించలేకపోయినచో, సరాసరి మా యీక్రింది ఇండియా ఆఫీసుకు వ్రాయుడు.

THE OTOGEN DEPOT,
India Office,
27, Nicholson Road, LAHORE.

మనసారదందిని
ఎరుపు, తెలుపు, పసుపు, చురుకుగల అంటు వ్రణములను వ్యాధులను ఖండించును. వీసా రు 2/- అనుపానమువకు చందిని అత్తరు వీసా రు 0-12-0 పోస్టేజిప్రత్యేకం. పి. శ. పి. అండ్ కంపెనీ. ఆయుర్వేదనమాజం. పెరిదేపి. నెల్లూరుజిల్లా.

గుట్టుమార్కు అమ్మదాంజనము
అయిదుమన్ను మానవకోటికి అమూల్యరాయ పైనది
అమ్మదాంజన్ డిపో,
పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు.



ప్రస్తుతము లభించు హింద్ సైకిళ్లు అదివరకు వాటికంటే మిక్కిలి అందముగాను, మంచి పనితనముతోను చేయబడుచున్నవి. హిందూ దేశపు రోడ్లమీద పోవుటకు అనుకూలించు నట్లుగా దృఢమగు పోర్కులతోను, గట్టి చట్టములతోను అమర్చబడినవి.

హింద్ సైకిల్స్ లిమిటెడ్ వారిచే తయారు చేయబడినవి.

HIND CYCLES LIMITED BOMBAY — HIND India's Own

మద్రాసు రాజధానికి సోల్ ఏజంట్లు (సంస్థానములతో సహా):
డిలక్స్ ట్రేడింగ్ కంపెని, పాలకరై తిరుచినాపల్లి
బ్రాంచి: 11 థ్రాడ్వే మద్రాసు

అన్ని చోట్లను దొరుకును.

HC. 13 TL

SIS
తయారీలు

★ క్రేప్ - డి - షైన్
★ సెటీన్స్
★ జార్జెట్సు
★ నినాన్స్
★ టఫేటా

అనేకరంగులలో, అందమైన డిజైన్లలో "ప్రింటెడ్" రకాలు సిద్ధముగా ఉన్నవి. రంగులకు గ్యారంటీ!

వెంటనే సరఫరా చేయుటకు స్టాకులు తయారుగా ఉన్నవి.

టోకు వర్తకులారా! మీ అమ్మకానికి కావలసిన వాటికోసం వెంటనే వ్రాయండి.

ది సౌత్ఇండియన్ సిల్క్స్ లిమిటెడ్,
గుడియాత్తం — దక్షిణ ఇండియా
టెలిగ్రాం: "SILKMILLS"

లిటిల్సు
ఓరియంటల్ బాం
నొప్పులకు పోట్లకు భారతదేశపు అమోఘ చికిత్స.

కీళ్ల వాతము
తుంటి నొప్పి
నడుము నొప్పి
తల నొప్పి
బెణుకులు
కండరముల పోటు
పోగొట్టును

'దీనిని రాచినవెంటనే శమనము కలుగును'

నేతాజి బోసు రోడు
కార్పొరేషను తీర్మానం

మదరాసు, అక్టోబరు 9: మదరాసు కార్పొరేషను సంఘం, డిప్టీ మేయరు సత్రసాల వెంకట్రామనుగారి అధ్యక్షతను సమావేశమయినపుడు, చీనాబజారురోడుకి "నేతాజి బోసురోడు" అని పేరు మార్చుటకు తీర్మానించబడెను. ఎ. ఆర్. వి. ఆచారిగారు తీర్మానం ప్రతిపాదించగా పి. భావ్యం చెట్టిగారు బలపరచిరి. టి. సుందరరావు నాయుడుగారు యీ విషయం పర్కు కమిటీవారి నిర్ణయానికి విడిచిపెట్టాలనిరి. "అబ్దులు కలాం ఆజదు రోడు" అని పేరు మార్చాలని ప్రతిపాదించిరి. కొంతచర్చ జరిగినపిమ్మట ఆచారి తీర్మానం అంగీకరించబడెను. అ. ఖాదరుగారి తీర్మానం ఓడిపోయెను.

కార్మిక సమ్మెలు జరుగకుండ వారించుటకును, కార్పొరేషను కార్మికులకు అధికారులకు సామరస్యం కుదుర్చుటకు ఉపయోగపడుటకై లేబరు సెలుంఫేరు ఆఫీసరు సెలకు రూ 250-50-500 జీతంపై నియమించమని కమిషనరుగారు సూచించిరి. మంత్రి డానియలు తామసుగారు కూడ యిందు కంగీకరించిరని తెలిపిరి. ఈ ఉద్యోగిని నియమింపరాదని ఎ. ఆర్. వి. ఆచారిగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

కార్పొరేషను జన్మదినోత్సవంనాడు త్రివర్ణ పతాకం రిపను భవనములపై సేల ఎగురవేయ లేదని పి. భావ్యం చెట్టిగారడుగ ఆ విషయం తాము గమనించలేదని, యికముందు సభలు జరుగునపుడు, ఉత్సవ సమయాలందు సదరు పతాకం ఎగురవేయుదుమని కమిషనరుగారు తెలిపిరి.

ఎన్. ఎస్. వరదాచారిగారు

ఎన్. ఎస్. వరదాచారి ఎం. ఎల్. ఎ. గారు, తాము యిదివరకు యితర విషయాలలో ప్రకాశం మంత్రివర్గంతో అనేక విషయాలందు ఏకీభవించక పోయినా ప్రభుత్వంవారి కస్త్రపరిశ్రమ విధానాన్ని పూర్తిగ బలపరుస్తున్నానని క్రొత్తమిల్లుల కనుమతించరాదని, ట్రిప్లికేను బహిరంగ సభలో తెలిపిరి.

ఆంధ్ర కస్తూరిబాయి నిధి

కాంస్టిట్యూషనలు అసెంబ్లీకి సభ్యునిగ ఎన్నుకొనబడినందున, తాను చేయుచున్న ఆంధ్రరాష్ట్ర కస్తూరిబాయి నిధి పనులన్ని కేంద్ర కార్యాలయమునకు (బజాజువాడి, వర్ధా) ఒప్పగించితినని జి. దుర్గాబాయి ఎం. ఏ. బి. ఎల్ గారు తెలుపుచున్నారు.

విద్యామంత్రి ప్రశ్నావళి

విద్యాశాఖామంత్రి ప్రశ్నావళి శాసనాలని చాలామంది వ్రాస్తున్నారనీ, ప్రతి హైస్కూలు హెడ్మాస్టరుకు పంపియున్నామనీ పత్రికల్లో పడ్డవాటిని ఉపయోగించుకోవచ్చునపి విద్యాశాఖా మంత్రి ప్రకటిస్తున్నారు.

జిల్లా విద్యాశాఖాధికారుల సభ మదరాసులో మంత్రి అవినాశలింగంగారి అధ్యక్షతకు యీనెల 17, 18 తేదీలందు జరుగును. నూతన విద్యావిధానం గూర్చి చర్చింతురు.

కమ్యునిస్టులు దేవాలయ ధర్మకర్తలుగా ఉండవచ్చునా?

చెన్నపురి, అక్టోబరు 5: గుంటూరుజిల్లా మామిళ్లపల్లిగ్రామంలో ఒక దేవాలయానికి కొందరు ధర్మకర్తలను రిలిజియస్ ఎండోమెంట్సుబోర్డువారు నియమించారు. అందులో కొందరు కమ్యునిస్టులనీ, వారికి దేవుడు దేవాలయం అంటే నమ్మకం ఉండదు. కాబట్టి తొలగించవలసిందిగా రిలిజియస్ ఎండోమెంట్సు బోర్డుకు కొందరు ఆక్షేపణదారుల తరపున అడ్వొకేట్లు శ్రీ కొమరాజు కృష్ణమూర్తి, జి. ఎస్. సూరి గారలు ఒక అఫిడవిట్టును దాఖలు చేశారు.

రివిజను పిటిషను నిరాకరణ

మదరాసు, అక్టోబరు 8: మధుర 1 వ తరగతి మేజిస్ట్రేటు కమ్యూనిస్టు శ్రీ పి. రామమూర్తిపై జారీచేసిన నిర్బంధ ఉత్తరవుమీద హైకోర్టులో దాఖలైన రివిజను పిటిషనును న్యా. యూహ్యాలీగారుయీదినం త్రోసివేశారు. శ్రీరామమూర్తిగా రిపుడు జెయిలులోమీద ఉన్నందువల్ల రివిజను దరఖాస్తును చర్చించడం నిరుపయోగమనే అభిప్రాయం తెలుపుతూ న్యాయమూర్తి దరఖాస్తును త్రోసివేశారు.

ఉద్యోగుల మార్పు

ఎం. బాలకృష్ణ మీననుగారు కృష్ణజిల్లా పోలీసు సూపర్నెంటు 2 నెలలు సెలవొసంగబడిరి. బి. అప్పస్వామిచెట్టిగారు కర్నూలు డిప్టీ కలెక్టరుగ మార్చబడిరి.

సి. టి. ఒలు

తూర్పు గోదావరిజిల్లా కమర్షలు టాక్సు ఆఫీసరు సి. ఎస్. చంద్రశేఖరశాస్త్రిగారు విశాఖ జిల్లాకు మార్చబడిరి. పి. బి. బాపిరాగారు తూ. గోదావరి. సి. టి. గా నియమింపబడిరి.

"ఆంధ్రకేసరి హాల్"
మద్రాసుజిల్లా కాంగ్రెసువారి ప్రయత్నం

మద్రాసుజిల్లాకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం శ్రీయం. కె. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై చెన్నరాష్ట్ర ప్రభుత్వంవారు అఖిలభారత కాంగ్రెసు యొక్క స్వయంపోషక ప్రణాళికను ప్రోత్సహించి దేశమునకు చేయుచున్న సేవను అభినందించుచూ, ఇటీవల కొందరు శాసనసభాసభ్యులు మంత్రివర్గముమీద పన్నుచున్న కుట్రలను తీవ్రముగా ఖండించుచూ తీర్మానించిరి.

ఈ సమావేశములోనే చెన్ననగరమునందు ఆంధ్రకాంగ్రెసుభవన నిర్మాణమునకు పూనుకొనుటకును, ఇందుకుగాను రెండులక్షల రూపాయలు విరాళములు పోగుచేయుటకును నిశ్చయించబడినది. పలుకుబడిగల నగరవాసులతో ఒక ఉపసంఘమును నియమించి ఈ కార్యక్రమమునకు పూనుకొనుటకు అధ్యక్షులు యం. కె. వెంకటరెడ్డిగారికి అధికారమివ్వబడినది. ఈ కాంగ్రెసు భవనంలో ఆంధ్రకేసరి పేరుతో ఒక పబ్లికుహాలు, ఒక పుస్తక భాండాగారము, జిల్లానుంచి చెన్ననగరమునకు వచ్చిపోవు కాంగ్రెసు ప్రముఖులకు వసతిగా నుండుటకుగాను 20 గదులు కట్టుటకును నిశ్చయించబడినది.

తరువాత ఈ సంఘముయొక్క యాజమాన్యముక్రింద అక్టోబరు 10 వ తేదీ మొదలు ఒక నెలదినములవరకు చెన్ననగరమునందు ఆంధ్రరాష్ట్రమహిళా రాజకీయ పాఠశాలను, ఉత్తర భారతీయసంఘ, జాతీయవిద్యార్థి కాంగ్రెసు సంఘముల సహకారముతో నడుపుటకు తీర్మానించబడినది. ఈ కార్యక్రమ నిర్వహణకై యం. కె. వెంకటరెడ్డిగారు అధ్యక్షులుగాను, శివరాజ్, యం. యస్. అప్పారావు, హరిగోపాల్, సి. యమ్. శర్మ, డా॥ కె. వి. స్వామి, బి. యస్. శర్మ, ఆన్నెరాజ్యం, స్వామి తులసీదేవిగార్లు కమిటిమెంబర్లుగాను, బి. హనుమంతరావుగారు కార్యదర్శిగాను నియమింపబడినారు.

టెక్సుటైలు లంచపు కేసు
హైకోర్టులో ప్రభుత్వ అపీలు

మదరాసు, అక్టోబరు 9: శ్రీ ఆర్. కే. పిళ్లై, శ్రీ జయరామనాయుడు అనువారు చేసితవస్త్రముల ఎగుమతికై తమకు కావలసిన మాసావారి కోటాను పొందుటకుగాను జాయింటు టెక్సుటైలు కమిషనరు శ్రీ యస్. ఇ. యస్. రాఘవాచారి, టెక్సుటైలు కమిషనరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ యస్. సత్యమూర్తిగార్లకు 29-11-45 వ తేదీని లంచం యివ్వ ప్రయత్నించారని పోలీసులు వారిపై తెచ్చిన కేసులో ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు ముద్దాయిలు నిర్దోషులని భావించి వారిని వదిలివేసి యుండెను. ఆ ఉత్తరవుపై ప్రభుత్వము యిపుడు హైకోర్టులో అపీలు చేయగా న్యా॥ యూహ్యాలీగారు అడ్వకేటు జనరలు వాదనలను విని అపీలును అడ్మిట్ చేసుకొంటూ విడుదలైన అధ్యక్షులకు నోటీసుజారీచేయునట్లు ఆజ్ఞాపించారు.

పొగాకు పంట

శ్రీ జి. ఎల్. నారాయణగారు, ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షులు, ప్రధానమంత్రిని, ఆహారశాఖ కార్యదర్శిని చూచి, గత మూడేండ్లలో పొగాకు పండించనటువంటి పొలాలలో యీవత్సరం పొగాకు పండించరాదను నిషేధాజ్ఞ చాల ఆలస్యంగా జారీచేయబడెననియు, రయితులపుడే నాట్లు ప్రారంభించి నష్టపడినందున యీవత్సరానికి మాత్రం ఈ ఉత్తరువు ఉపసంహరించుకోమనియు కోరిరి.

ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లా బోర్డుల ఎన్నికలుగూడ నవంబరులో జరిపినచో అదేసమయమున మీరటులో కాంగ్రెసు జరుగుచున్నందున కాంగ్రెసు అభ్యర్థులకు కష్టంగా నుండును కనుక వాయిదావేయమని జి. ఎల్. నారాయణగారు ప్రధానికి సూచించిరి.

సహకార విక్రయ సంఘాలు

చెన్నరాష్ట్రమునందలి సహకార విక్రయ సంఘాల ఫెడరేషను వార్షిక సమావేశ ప్రారంభోత్సవం, చిపాకులో మంత్రి గిరిగారు 6 వ తేదీన జరిపారు. ఆర్. ఆర్. సత్యనాథను, రిజిస్ట్రారుగారు వ్యవసాయ సరకుల మార్కెటింగు 5 సంవత్సరాల కార్యప్రణాళికను గూర్చి విపులంగా తెలిపిరి. ఎరువులు విత్తనాలు పనిముట్లు వ్యవసాయదారులకు పంచే అధికారం సహకారశాఖకు ఉండడం మంచిదికాని, వ్యవసాయశాఖకు ఉండరాదనిరి.

గిరిగారు ప్రసంగించుచు రయితులకు కొంచెం లాభంవిడచి ఫలసాయములకు కనీస ధరలు నిర్ణయించాలనియు, ఎక్కువ గిడ్డంగులు కట్టించాలనియు సూచించిరి. కొన్ని తీర్మానములు గావించిన పిమ్మట సభ ముగిసెను.

వాడుకవస్తువుల కంట్రోలు
మద్రాసు కేంద్రప్రభుత్వమునే అనుసరించును

హార్డింగు అండు ప్రాఫిటీరింగు ఆర్డినెన్సు కాలధర్మముకొండిన పిమ్మట, కేంద్రప్రభుత్వంవారు దాన్ని పునరుద్ధరించలేదు. అందుచే వాడుకవస్తువులు చాలవాటిపై కంట్రోలు తొలగిపోవును. అపుడు వస్తువులు లభించుట కష్టమగును. లభించినా అత్యధికధరలకు దొరకును. ఈ విషయమున, మదరాసు ప్రభుత్వాధికారులను ప్రశ్నించగా మదరాసు ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని అనుసరింపక గత్యంతరం లేదనిరి. దిగుమతి సరకు బొంబాయి, కరాచీ మున్నగు పైరాష్ట్రపు రేవులలో దిగును. వర్తకులుగాని, కేంద్రప్రభుత్వంగాని, చెన్నరాష్ట్రానికి రావలసిన కోటా పంపుటకు పూచీపడితే, ప్రభుత్వంవారు ధర కంట్రోలు చేసి సరిగా పంపకం చేయగలరు. ఆ పూచీ ఎవరు పడనందున ధర కంట్రోలు చేస్తే సరకు రేవుల నుండి మదరాష్ట్రానికి రాకుండా, యితర రాష్ట్రాలకు సంస్థానాలకు పోవును. కనుక కంట్రోల్సు తొలగియుండు పరిస్థితులెలాగుండునో కొన్ని మాసాలు పరికించి చూతురు.

గతమాసంలో శాసనసభయందు అంగీకరించబడిన కంట్రోలు చట్టం అమలులో నుండి. అవసరమయిన వస్తువు లన్నింటిని కంట్రోలుచేయుటకు అందు అధికారం గలదు.

మోటారులన్ని యూరోపియను కంపెనీల చేతిలోనున్నవి. కనుక, అవి న్యాయంగా అన్నిరాష్ట్రాలకు సరిసమానంగా పంపునను నమ్మకంతో యితర రాష్ట్రాలలో లేకున్నా యీ రాష్ట్రంలో మోటారుల కంట్రోలు యింకనుఅమలునందుంచిరని తెలుపబడినది.

సర్. ఎస్. వి. రామమూర్తి గారు
రామపాదసాగరుచూచి అమెరికా పోవుదురు

మదరాసు, అక్టోబరు 8: సర్ ఎస్. వి. రామమూర్తిగారు, మదరాసు ప్రధాన కార్యదర్శి 15వ తేదీన మదరాసునుండి విమానంలోపోయి, నికిందరాబాదులో దిగి హైదరాబాదు ప్రభుత్వోద్యోగుడు సర్ మిర్జా ఇస్మేలుగారితో రామపాదసాగరు ప్రాజక్టు త్వరగా నిర్వహించుటనుగూర్చి చర్చించెదరు. వ్యవధి యున్నచో వీరు ప్రాజక్టు ప్రాంతానికిగూడ పోయిచూచి, మరునాడు విమానంలో వాషింగుటను ప్రయాణం కొనసాగింతురని తెలియుచున్నది.

మంత్రి భక్తవత్సలంగారుకూడ నికిందరాబాదు సంప్రదింపులలో పాల్గొందురు.

సర్ రామమూర్తిగారు అమెరికాకు బోవు ఇండియా రాయబారవర్గమునకు ప్రత్యామ్నాయపు నాయకునిగా వెడలుచున్నారు. డా॥ కైలాసనాథకట్జుగారు నాయకుడుగా వెడలుచున్నారు.

కే॥ శే॥

సర్. విలియం ఎయిలింగ్
మదరాసు హైకోర్టులో ప్రస్తావన

మదరాసు, అక్టోబరు 8: ఈవారి మదరాసు హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి వాడ్సవర్తు, న్యా॥ గోవిందరాజాచారిగార్ల సమక్షమున అడ్వకేటు జనరల్ శ్రీ ఏ. కే. రాజా అయ్యర్‌గారు వెనుక మదరాసు హైకోర్టు న్యాయమూర్తిగా నుండిన సర్ విలియం ఎయిలింగ్‌గారి మరణవార్త విన్నందుకు దుఃఖమును ప్రకటిస్తూ ఆయన సుగుణాలను ప్రశంసించి సానుభూతిని వెల్లడించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగారుకూడా అడ్వకేటు జనరలు తెలిపిన భావాలతో ఏకీభవిస్తూ తన సానుభూతి ప్రకటించారు.

క్రొత్తఉద్యోగి

ఎం. ఎ. షెరీఫ్‌గారు, (2 వ మేజిస్ట్రేటు) మదరాసు నగరంలో వస్త్రముల సప్లయి సంపకము సరిసమానంగా జరుగునట్లు చూచుటకై అసిస్టెంటు టెక్స్టయిలు కమిషనరు (తణికీ ఉద్యోగి)గ నియమింపబడి శనివారం చార్జీ పుచ్చుకొనిరి.

ఇదిమాత్రమే గండిష్టుటయర్!



ఫయర్‌స్టోన్‌వారిచే మాత్రమే, అనుసరింపబడుచున్న 'గం-డిపింగు' విధానము

* అదనపు బ్లో-ఔట్ రక్షణ
* మీ సొమ్ముకు అధికమైన విలువ,
* ఎక్కువ మైళ్లు పోగలుగుట, సమకూర్చును.

ఫయర్ స్టోన్
Firestone

ఫయర్‌స్టోన్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ ఆఫ్ ఇండియా, లిమిటెడ్.
బొంబాయి * మద్రాసు * కలకత్తా * బెంగుళూరు * నాగపూరు
లాహోరు * ఢిల్లీ * కరాచీ * కొలంబో * లక్నో



ఇవి యిప్పుడు దొరుకుచున్నవి.

- రిటాక్సు: శ్రేష్ఠమైన గాస్‌లైట్ పేపరు.
- విటెక్సు: కాంబ్రిక్సు ప్రింటింగుకు. అందమైన డ్లాక్‌టోన్‌కు.
- ప్రెస్టోనా: 'రేయన్' పద్ధతిలో విస్పష్టముగా ప్రతి అంశము కనబడుటకు.
- ఆర్తోక్రం: శ్రేష్ఠమైన ఎఫ్ లార్డింగ్ పేపరు.
- జివాలక్సు వెల్సు: మొదటి మూడు డైమెన్సనల్ పేపరు.

మీ లోకల్ ఫోటో డీలరును చూడుడు.

ప్రసాద్ ట్రేడర్సు
కస్తూర్‌బా గాంధిరోడు కాన్పూరు.

అన్నిబాధలను, నొప్పులను వెంటనే నివారించుటకు
కాస్పిన్
నమ్మకమైన నిరపాయకరమైన బాధానివారిణి.

ట్యూబులలో గాని, ప్యాకెట్లలో గాని దొరకును.



బెంగాల్ కెమికల్
ఏజెంట్లు: ఎన్. దేశాయ్ గౌండరు అండ్ కో, 41, బందరు వీధి, మదరాసు.

మళ్లీ మళ్లీ వచ్చు దగ్గును త్వరితముగా నివారించుకొనుటకు పెక్టుసిన్ కాఫ్‌సిరప్‌ను వాడుడు. ఇది వ్యాధి మూలకారకమును తావులకు చూచ్చి, ఊపిరితిత్తులను, వాయు మార్గమును శ్రమచేసి కళ్లెను వెలింగుచు.

కోరింత దగ్గులకు, పడిశెభారములకు, ఇన్‌ఫ్లుయంజా, శ్వాసకాస మొదలగువాటికి ఇది నమ్మకముగా పనిచేయును. పిల్లలకు వాడుటకు, నీలిరంగు కాగితము గల పిల్లల పెక్టుసిన్‌ను ఉపయోగించుడు.

పెక్టుసిన్ కఫ్ సిరప్

4, 16 ఔ॥ సీసాలలో ఇది లభించును.

సినాటిక్ (ఇండియా) లిమిటెడ్
12 స్ట్రీటరోడ్, బొంబాయి 7.
పె. నెం. 42650

లండన్ ఆఫీసు: 128/129 పిన్‌చర్చ్, లండన్, ఇ.సి.2
స్టాకిస్టులు: ఎం. జే. బోరా & కో.
423 కాల్బాదేవిరోడు, బొంబాయి 2.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు: దక్కన్: దక్కన్ డిస్ట్రిబ్యూటర్సు, లక్ష్మిరోడ్, పూనా 2. సెంట్రల్ ఇండియా, సెంట్రల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్సు 44. బాంబాగ్‌రోడ్, ఇందోరు. మద్రాసుప్రెసిడెన్సికి సోల్ డిస్ట్రిబ్యూటర్సు: కె.కె. పిళ్లై అండ్ కో. రాయపేట, మద్రాసు.

ప్రకటన

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 7/1946.

వాది: శ్రీనగరేశ్వరస్వామిదేవాలయము ట్రస్టీ యిల్లూరు యెల్లయ్య.

ప్రతివాదులు: హయాత్ మొహిదీను వగైరాలు

1. వాది కర్నూలుకోట శ్రీనగరేశ్వరస్వామి దేవాలయమునకు ట్రస్టీగా ఏర్పాటు కాబడి పదరు దేవాలయమునకు సంబంధించిన భూములు ప్రతివాదుల స్వాధీనము నుండి తప్పించి వాది స్వాధీనపర్చుకొనుటకు దావాబడినది.

2. ఈ దావాలోని 4-వ ప్రతివాది యగు కర్నూలు యిలాకా జోహరాపురము (Joharapuram) గ్రామము వాతే నాగప్పకు కొమాగైయున్నూ, కోవెలకుంట్ల గ్రామము రామలింగప్పకు భార్య యున్నూ అయిన వీరమ్మ, పురపు సుభద్రమ్మ అను నామె స్వాధీనములో కల్లూరు గ్రామములోని పైయాషి నెంబరు 78 పాత సర్వే నెంబరు 673-A కొత్త సర్వే నెంబరు 673-A పాత విస్తీర్ణము య 9-45 శెంట్లు శిస్తు రు 11-13-0. కొత్తవిస్తీర్ణము య 10-79 శెంట్లు. శిస్తు రు 13-8-0. అను భూమి వుండేబందున ఆమెను ఈ దావాలో 4-వ ప్రతివాదిగా చేర్చి సమనులు ఎన్నితూర్లు పంపినా తీసుకోకుండా తప్పించుకొని తిరుగుచున్నందున కోర్టువారు దావా సమనులు Substituted service ద్వారా పంపునటులనూ, ఆంధ్రపత్రికలో ప్రచురించునటులనూ వుత్తర్వు చేయుచూ దావా 12-10-1946 నాటికి వాయిదా వేసినారు. కాబట్టి ఆక్షేపణ వున్నవారు వాయిదా రోజున హాజరయి తెలుపుకోగలందులకయి యీరూమూలకముగా తెలియ చేయనైనది.

కే. అచ్చయ్యశెట్టిగారు, బి ఏ, బి.ఎల్.
వకీలు, కర్నూలు.



గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయపరాజయ అదృష్ట యంత్రం. రు. 3. జాతకనకలు చేత జాలు ప్రయాకాలం వృత్తి తెలుపవలెను.
హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 10:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) కొత్త రకం మెషిన (నేల్స్ టాక్సుతో సహా) పప్పు మదరాసు ఆఫీసు వెల, 97-0-0.

ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి చెక్కురకం స్టాకులేదు. ఎక్సు సెల్లర్ (నేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" "బజారు" 240-0-0

మెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 37-8-9 ఆముదం మిల్‌డిలెవరి ఎక్సుసెల్లరు పర్ ఇంగ్లీకాండి 500 పౌనులుగలది 275-0-0 చక్కెర: ఉయ్యూరు "ప్యారీ" 52-6-7, మోతిహారీ హట్సా 52-3-9.

బంగారు- వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1 కి ఎడ్వర్డుబొమ్మ వెల 68-0-0 పెట్లాబంగారు తులం 101-0-0 మూసబంగారు 99-12-0 నీమ వెండి తులము 100 కి (రెడి) 172-0-0 తులం వెండి 1 కి 1-12-0.

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 9:

న్యూయార్కుదూది: అక్టోబరు 38 58/38.97 నవంబరు 38 47/38 47 డిసంబరు 38 37/38.83 జనవరి 38.22/38.22 మార్చి 37.98/38 51 మే 37.55/37.55 జూలై 36.37/36.73 అక్టోబరు 33 19/33 19 డిశంబరు 32 80/32.80 జనవరి 32 70/32 70. మార్చి 32 49/32 49.

మిడ్లింగ్ హోజరు		39 38
మార్చి	(గరిష్ఠధర)	38 56
	(కనిష్ఠధర)	37.87

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	38 51
నిన్న	38.18
నేటి ముగింపు వెల	38.98
నిన్న	38 39

బట్టలమిల్లుల విషయంలో ప్రకాశంగారి విధానం

అం. రా. కాం. కార్యవర్గం అభినందన

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, అక్టోబర్ 9: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నేడు శ్రీ ఎన్. జి. రంగాగారి అధ్యక్షతను సమావేశమైనది. ఖాదీ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఈ రాష్ట్రంలో నూలు, బట్టలమిల్లుల ప్రాబల్యాన్ని తగ్గించేందుకున్నూ, వ్యాపారంలో పెట్టుబడిదారీ ప్రాబల్యాన్ని అరికట్టేందుకున్నూ పూనుకొన్నందుకు ప్రధాని ప్రకాశంగారిని అభినందిస్తూ ఒకతీర్మానం చేశారు.

ప్రకాశంగారి మంత్రివర్గాన్ని పడద్రోయడానికి కొందరు శాసనసభ్యులు చేస్తున్న ప్రయత్నాల యెడల ఆశ్చర్యం వెలిబుచ్చుతూనూ ఖాదీ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలులో పెట్టినందుకు ప్రకాశంగారు ఇటీవలనే మహాత్ముని ప్రశంసలనందినారు కనుక, ఈ ప్రయత్నాలను నిరసించి, ఆయనకు వెన్నుదన్నుగా ఉండవలెనని ప్రజలను ప్రార్థిస్తూనూ మరో తీర్మానంచేశారు.

13 గురు మంత్రులలో 10 మంది ఆమోదించిరి

తక్కిన ముగ్గురుగూడ ఆమోదింపనున్నారని ప్రకాశంగారు

మద్రాసు, అక్టోబరు 9: మద్రాసు ప్రధానామాత్యులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు పత్రికలకు ఈక్రింది ప్రకటన జారీచేసియున్నారు:

గతమాసం 29 తేదిన ప్రధానమంత్రి భవనమున జరిగిన సభలో 7 గురు మంత్రులు మాత్రమే యుండిరని, క్రొత్త మిల్లుల స్థాపన సందర్భమున ప్రభుత్వము వారవలంబించుచున్న విధానముపైవారు భిన్నాభిప్రాయులై యుండిరని నిన్న మద్రాసు మెయిలు పత్రిక ఒక వార్త ప్రకటించెను. ఈ ప్రకటన నిజముకాదు. సభకు 8 మంది మంత్రులు హాజరైరి. వారు (1) గౌ॥ వి. వి. గిరి (2) గౌ॥ శ్రీమతి దుర్గాబాయి లక్ష్మీపతి (3) గౌ॥ కుమారస్వామిరాజా (4) గౌ॥ భక్తవత్సలం (5) గౌ॥ కరంత్ (6) గౌ॥ డేనియల్ థామస్ (7) గౌ॥ రాఘవ మీనన్ (8) ప్రధాని గౌ॥ టి. ప్రకాశం దీర్ఘచర్చ జరిగిన తర్వాత నిర్ణయము ఏకగ్రీవముగా జరిగెను. ఏకగ్రీవముగు ఈ నిర్ణయమును పురస్కరించుకొనియే ప్రధాని ప్రభుత్వవిధానమును ప్రకటించెను. దరిమిలాను, ఈనెల 7 తేదీన మంత్రివర్గ సభ జరిగినప్పుడు జరిగిన చర్చలో గౌ॥ కోటిరెడ్డి గారును గౌ॥ భావ్యంగారును సెప్టెంబరు 29 తే సభా నిర్ణయమును ఆమోదించిరి. ఈసభలకు రానివారు యింకా ముగ్గురున్నారు. వారు త్వరలో ప్రకటన గావించెదరు. ఇందులకు, 13 గురిలో 10 మంది యిదివరకే ప్రభుత్వవిధానమును ఆమోదించియుండిరని, తక్కిన వారు త్వరలో ఆమోదింప నున్నారని స్పష్టముకా గలదు.

గౌ॥ కుమారస్వామి రాజాగారికి ఆరోపింపబడిన ఉపన్యాసము ఆయన నిజముగా చేసెనా, చేసిన యెడల యెందుకుచేసెను అను విషయము ఇప్పుడు విచారణలో నున్నది. అ. ప్రే.

వస్త్రపరిశ్రమ విధాన ఖండనం

కుమారస్వామిరాజాగారు, వ్యవసాయశాఖమంత్రి ఖద్దరు పరిశ్రమకు ప్రభుత్వం వారు సర్వదా ధనసహాయం చేయవలసియుండుననియు, కేంద్ర ప్రభుత్వం యితర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించవిది మదరాసు ప్రభుత్వంమాత్రం ముందుగ నేత మిల్లుల నిరుత్సాహపరచుపద్ధతి ననుసరించుట అనుచితమనియు, విలేఖరులు ప్రశ్నింపదెలిపిరి.

పబ్లిసిటీ ఆఫ్ ఇండియా కార్యాలయమునందు బుధవారం సాయంకాలం జరిగిన బహిరంగసభలో, మదరాసు ప్రభుత్వంవారి వస్త్రపరిశ్రమ విధానమును ఖండించుచు, అధ్యక్షులు సర్. ఎస్. గోపాలస్వామయ్యంగారు ఉపన్యాసకులు టి. టి. కృష్ణమాచారి, కె. జి. శివస్వామి గారు ఉపన్యశించిరి.

మైసూర్ అబ్రేసివ్స్ లిమిటెడ్, బెంగుళూరు

మెరుగుపెట్టు కాగితములు, గుడ్డలు, సానపెట్టు రాళ్లు (Abrasives) మొదలైనవి తయారుచేసి అమ్మకము చేయుట ముఖ్య లక్ష్యముగా ఈ లిమిటెడ్ కంపెనీస్థాపింపబడినది. అనుమతి పొందిన మూలధనము రు 10 లక్షలు. జారీ చేసిన మూలధనము 5 లక్షలు. షేరు విలువ రు 10 లు, దరఖాస్తుతో రు 5 లును, అల్లాటుమెంటు పిదప రు 5 లును చెల్లించవలెను. జారీచేసిన షేర్లలో 25000 ల షేర్లు మెమొరాండం ఆఫ్ అస్సోసియేషనులో సంతకముచేసిన వారును, డైరెక్టర్లును వారి మిత్రులును తీసికొనినట్లును మిగిలిన 25000 ల షేర్లు ఇప్పుడు ప్రజలకు ఇచ్చుచున్నట్లును కంపెనీ ప్రకటనలో తెల్పబడినది. షేరు లిస్టు ది 11-10-46 న తెరువబడి, కోరిన మొత్తమునకు చందాలు వచ్చినట్లు కనబడిన వెంటనే గాని ఎట్లయినను ది 19-10-46 ముందరకాకుండ గాని ముగింపబడును. పూర్తివివరములను తెల్పు ప్రకటన స్తులాంతరమున కానవచ్చును.

మెరుగుపెట్టు కాగితములు, సానపెట్టు రాళ్ళు ఆధునిక పరిశ్రమలకు చాల అవసరము. వీటికి భారతదేశమున రెండుకోట్ల రూపాయలపైన గిరాకీ యున్నదనియు ఇందు ఎక్కువభాగము ఇప్పుడు ఇతర దేశములనుంచి దిగుమతి యగుచున్నదనియు, ఈ కంపెనీ పాలుపరి అందవలసినగా రు. 10 లక్షల సరుకు ఉత్పత్తి చెయ్యగలరు గనుక ఈసరకుకు మంచిగిరాకీ యుండగలదనియు, కంపెనీకి మంచి లాభములు రాగలవనియు కంపెనీ ప్రకటనలో తెల్పబడినది.

ఈ కంపెనీ డైరెక్టర్లలో అనేకులు వ్యాపార ప్రముఖులు. ప్రత్యేకించి శ్రీ పి. యస్. నారాయణగారు ఈ పరిశ్రమలో విశేషానుభవము కలవారు.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని
బాట్లివాలా ఏగ్‌మిక్శ్చర్ మరియు మాత్రలు
వాడుడు. ఐ. ఎం. ఎస్. డాక్టర్లచే శిఫారుచేయబడినది. కెమిస్టులవద్దను, వరుతుండుకొనుటలోను దొరకును. హోల్ సెల్లింగ్ ఏజెంట్లు:—
P. M. PATNI & Co. PRINCESS STREET, BOMBAY, 2. TEL. ADD. LIGATURE.

శ్రీ ఆనందభవన్
నెం. 16, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.
కాఫీ & భోజనహోటల్
పరిశుభ్రమై-దివ్యమైన-బహురుచిగల-భోజనము పెట్టబడును.
ఉ॥ 9-30 నుండి మ॥ 2-30 వరకు సా॥ 6 నుండి రా॥ 9-30 వరకు
రుచిగలమిశ్రాయి-దివ్యమైన కాఫీ, ఫలహారములు దొరకును. స్త్రీలకు ప్రత్యేకస్థలము.
టీ పార్టీలకు సప్లయి చేయబడును.

ఇది ప్రాస్పెక్టస్ కాదు. ప్రకటన మాత్రమే.

(చందాల జాబితా 1946 అక్టోబరు 11-వ తేదీ శుక్రవారము ఉదయము 11 గంటలకు తెరవబడి, ఇందులో కోరబడిన మొత్తమునకు సరిపోవు చందాలు చేరినట్లు కనబడినవెంటనే గాని, ఎటులైనను 1946 అక్టోబరు 19-వ తేదీ శనివారము కంటె ముందుగా కాకుండ గాని ముగింపబడును.)

ప్రాస్పెక్టస్ కాపీయొకటి బెంగుళూరులో రిజిస్ట్రార్ ఆఫ్ జాయింట్ స్టాక్ కంపెనీస్, మైసూరు, వద్దను, సర్టిఫై చేయబడిన కాపీ బొంబాయిలోని రిజిస్ట్రార్ ఆఫ్ జాయింట్ స్టాక్ కంపెనీస్ వద్దను దాఖలుచేయబడినవి.
కంపెనీ షేర్లను జాబితాలో చేర్చుటకు, బొంబాయిలోని నేటివ్ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్సు అసోసియేషనుకున్ను, మద్రాసులోని స్టాక్ యెక్ఛేంజి అసోసియేషన్ లిమిటెడ్., కున్ను త్వరలో దరఖాస్తు చేయబడును.

మైసూర్ అబ్రేసివ్స్, లిమిటెడ్.

(1938 సం॥పు XVIII మైసూరు కంపెనీల ఆక్టు క్రింద స్థాపింపబడినది.)

ఈ కంపెనీవారికి బ్రిటిష్ యిండియాలో యెచ్చటను వ్యాపారస్థలము లేదు.

స్థాపించిన తేదీ: 1946 సెప్టెంబరు 2 నెం. C 421-46. 47.

అనుమతిపొందిన మూలధనము రు. 10,00,000
షేరు 1-కి రు 10/-ల వంతున 1,00,000 షేర్లుగా విభజింపబడినది.

జారీచేసిన మూలధనము రు. 5,00,000
షేరు 1-కి రు 10/-ల వంతున 50,000 షేర్లుగా విభజింపబడినది.

జారీచేసిన షేర్లలో, మెమొరాండం ఆఫ్ అసోసియేషనులో సంతకము చేసిన వారు, డైరెక్టర్లు, వారి స్నేహితులు, 25,000 షేర్లు (శ్రీ పి. ఎస్. నారాయణగారినుండి తీసికొన్న పరికరములకు, స్టాకుగాను వారికి ముట్టవలసిన విలువ మొత్తమున కొంత చెల్లుబడిగా, వారికిని వారి నామినీలకును అలాటుచేసిన 10,000 షేర్లతోసహా) తీసికొనుచున్నారు. షేరు 1-కి రు 10/-ల వంతున మిగతా 25,000 షేర్లు ప్రజలకు యివ్వబడును.

షేరు ధనము చెల్లించవలసిన విధము:

దరఖాస్తుతో	... ...	షేరు 1-కి రు 5/-
అలాటుమెంటు పిదప	... ...	,, రు 5/-

ప్రజలకివ్వజేయబడుచున్న షేర్లు యావత్తు మొత్తము బొంబాయిలోని, శ్రీ పి. ఆర్. సుబ్రహ్మణ్యంగారిచే అండర్‌రైట్ చేయబడినది.

డైరెక్టర్లు

1. డాక్టరు సర్ ఆర్. ఎం. అలగప్పచెట్టియార్, కెటి., ఎం. ఎ., డి లిట్, బార్-ఎట్-లా, "కృష్ణవిలాస్" వేపేరి, మద్రాసు.

2. డి. కే. శేషాద్రిగారు, బి. కాం., మర్చంటు, "కుమార్ కాట్" హైగ్రౌండ్సు, బెంగుళూరు.

3. ధర్మప్రకాశ రావుబహదూర్ కే కుప్పుస్వామినాయుడుగారు, ఎం. ఎల్. సి., మర్చంటు, అలసూరు, బెంగుళూరు.

4. పి. హనుమంతయ్యగారు, ల్యాండ్‌లార్డు, మర్చంటు, కంట్రాక్టరు, నెం. 11, సెంట్‌మార్క్సురోడు, బెంగుళూరు.

5. మహమ్మద్ రహీం ఖలీలిగారు, ల్యాండ్ లార్డు, మర్చంటు, నెం. 10, ప్యాలెస్‌రోడు, బెంగుళూరు.

6. కే. ఎం. బషీర్ గారు, బి. ఎస్‌సి. (ఆనర్సు) మైన్ ఓనరు, మర్చంటు, నెం. 9-బి, సెంట్రల్‌స్ట్రీట్, బెంగుళూరు.

7. కే. వి. సుబ్బారావుగారు, B. Sc. (Eng.), A.M.I.E.E., A.M.I.E., మర్చంటు, నెం. 99-ఏ, ఆర్మీనియన్ వీధి, జి.టి. మద్రాసు.

8. బి. రుద్రాగారు, మర్చంటు, "రజతాద్రి" మల్లేశ్వరంపోస్టు, బెంగుళూరు.

9. పి. ఆర్. సుబ్రహ్మణ్యంగారు, ఎం. ఏ, మెబ్, నేటివ్ షేర్ అండ్ స్టాక్ బ్రోకర్సు అసోసియేషన్, బొంబాయి 61, స్టాక్ యెక్ఛేంజి బిల్డింగు, అపోలో వీధి, ఫోర్టు, బొంబాయి.

10. రాజనేవాసక్త డాక్టర్ బి. కే నారాయణరావు, B. A., M. B. C. M., L. R. C. P. D. O. (స్పెషల్) రిటైర్డు సీనియర్ సర్జన్, మైసూరు.

11. పి ఎస్. నారాయణగారు, B. A, B. Sc. (Min) M. M. G. I. F. G. M. S., (ఎక్సు-అఫీషియో) కన్‌సల్టింగు యింజినీర్, జియోలాజిస్టు, "మైన్స్ హౌస్" మల్లేశ్వరం, బెంగుళూరు సిటీ.

ప్రమాణీకరణము-పరీక్ష

ప్రమాణీకరణము-పరీక్షా (Standardisation and Testing) పనులకుగాను, పరస్పరము యేర్పాటు చేసుకొనగల మరతుల మీద, ది యింజనీరింగ్, అండ్ మినరల్ యిండస్ట్రియల్ రిసర్చి లేబరేటరీ వారు తమ లేబరేటరీని, కంపెనీ వుపయోగమునకై యిచ్చుటకు అంగీకరించియున్నారు.

ఇండస్ట్రియల్ వెల్‌ఫేర్ కమిటీ

డాక్టరు ఎం. ఎక్స్. మహాదేవన్, M. B. B. S, M. R. C. P., నెం. 12, కుమారపార్కు యెక్స్‌టెన్షన్, బెంగుళూరుసిటీ.

డాక్టరు ఎం. శివరాం, B. Sc, M. B. B. S., మల్లేశ్వరం పోస్టు, బెంగుళూరు సిటీ.

మానేజింగు ఏజెంట్లు

పి. ఎస్. నారాయణ అండ్ కంపెనీ లిమిటెడ్., "మైన్స్‌హౌస్" మల్లేశ్వరం, బెంగుళూరు సిటి.

లీగల్ అడ్వైజర్లు

పి. శివశంకర్ గారు, B. A., LL. B, అడ్వకేటు, మైసూరు హైకోర్టు, బెంగుళూరు.

అండర్ రైటర్లు

పి. ఆర్. సుబ్రహ్మణ్యంగారు, M. A, స్టాక్, షేర్ అండ్ ఫైనాన్సు బ్రోకరు, 61 స్టాక్ యెక్ఛేంజి బిల్డింగు, అపోలో వీధి, ఫోర్టు, బొంబాయి.

ఆడిటర్లు

పి. ఆర్. హరిహరన్ గారు, G. D. A., R. A., రిజిస్టర్డు అకౌంటెంటు, "గోమతి" నరసింహరాజ మొహల్లా, మైసూరు.

రిజిస్టర్డు ఆఫీసు

"మైన్స్ హౌస్" మల్లేశ్వరం, బెంగుళూరు సిటి.

బ్యాంకర్లు

ది బ్యాంక్ ఆఫ్ మైసూరు లిమిటెడ్., ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్., ది భారత్ బ్యాంక్ లిమిటెడ్.

ఉద్దేశ్యములు

మెమొరాండం ఆఫ్ అసోసియేషనులో వివరించిన పనులకొరకును, ముఖ్యముగా ఆధునిక పరిశ్రమలకు అత్యవసరమైన లోహ సంబంధమైనట్టియు, కృత్రిమమైనట్టియు మెరుగు, సానపెట్టు పరికరములు (Abrasives) పాలిషులు, శుభ్రపరచు మిశ్రద్రవ్యములు ఇవిగాక మెరుగు (Emery) గుడ్డ, (తడిది, పొడిది) ఎమెరీ కాగితము, కాండ్ పేపరు, క్రోకస్ పేపరు, గుడ్డ, ఎమెరీ చక్రములు, డిస్కులు, సానరాళ్లు, బిళ్ళయము, పిండి మరలు, కోరండ్ ఎమెరీ, మొదలైనవి వివిధరకముల అడ్ హిసివులు, ప్లాస్టిక్ బాండ్లు, తయారుచేసి అమ్ముటకును, ఈ కంపెనీ స్థాపింపబడినది.

ఇంజనీరింగ్ అండ్ జనరల్ ఇండస్ట్రియల్ రీసర్చిలేబరేటరీకి తోడుగా పని చేయుచున్న శ్రీ పి. ఎస్. నారాయణగారి అబ్రేసివ్ ప్రొడక్షన్ డిపార్టుమెంటుకు చెందిన పరికరములు, ముడిసరుకులు, తయారైన సరుకులు 1946 జూలై 1-వ తేదీ నాటికున్నవి, కంపెనీవారు సేకరించియున్నారు. శ్రీ పి. ఎస్. నారాయణగారినుండి సేకరించిన పరికరములు స్టాకులు డైరెక్టర్ల బోర్డువారు రు 1,76,700 లకు విలువ కట్టియున్నారు. శ్రీ నారాయణగారు తమకు రావలసిన మొత్తములో పాలు చెల్లుబడిగా రు 1,00,000 ల విలువకు 10,000 షేర్లు తీసికొనుటకు అంగీకరించియున్నారు. మిగిలిన రు 76,700 లు రొఖ్ఖ పూర్వకముగా వారి కివ్వవలెను.

మెరుగు పరికరముల పరిశ్రమ ముఖ్య పరిశ్రమలలో నొకటియై యున్నది. దీని మీదనే దాదాపు ప్రతి యితర పరిశ్రమ యొక్క సాఫల్యతయును కొంతవరకు ఆధారపడి యుండును. ప్రస్తుతము భారతదేశములో పూతలి, పోతలి, మెరుగు పరికరములు రెండుకోట్ల రూపాయలుపై మొత్తమునకు అవసరమైయున్నవి. వీటిలో చాలభాగము యింకను విదేశములనుండి దిగుమతియగు చున్నవి.

పరిశ్రమాభివృద్ధి

1939-40 సంవత్సరమున మైసూరు ఖనిజములనుండి మెరుగు పరికరములను తయారుచేయు అవకాశముల విషయమై పరిశీలించుటకుగాను డైరెక్టర్ ఆఫ్ జియోలజీ (కన్వీనరు) డాక్టర్ సర్ జే. సి. ఘోష్, ఇండియన్ యిన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు డైరెక్టరు, శ్రీ పి. ఎస్. నారాయణ, పారిశ్రామిక సంస్థల గవర్నమెంటు డైరెక్టరులతో కూడిన ఒక అబ్రేసివ్ సబ్ కమిటీని మైసూరు గవర్నమెంటుయొక్క ఇండస్ట్రియల్ ప్లానింగు అండ్ యాడ్వైజరీ బోర్డువారు నియమించియున్నారు. ఈ ఉపసంఘము వారు తమ విచారణలను ఫలవంతముగా ముగించిరి. ఆటోమటిక్ మెషినరీ గాని సెమీ ఆటోమటిక్ మెషినరీగాని లభింపకున్నను మిక్కిలి అగత్యమైన యుద్ధావసరములకును, ముఖ్యముగా మైసూరు సంస్థానములోను, బయటను, బిళ్ళయము, పిండి మరల పరిశ్రమలకే కాకుండ, గవర్నమెంటు, హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్టు లిమిటెడ్ వారి అక్కరలను తీర్చుటకును శ్రీ పి. ఎస్. నారాయణగారు, గృహ పరిశ్రమల పద్ధతిని మెరుగు పరికరములను తయారుచేసిరి.

ముడి వస్తువులు

కొరండం, స్టారోలైట్ ఖనిజములకు హాస్సాన్ తుంకూర్ జిల్లాలలో ఇతర బ్లాకులకును, కల్యాణి, మనికిరి, కోరాటగిరి, తిరుమలపూరులకును, శ్రీ పి. ఎస్. నారాయణగారు మైసూరు గవర్నమెంటు నుండి లైసెన్సులు పొందియున్నారు. ఈ బ్లాకులలో కావలసిన ఖనిజములు కలవు. పెక్కు సంవత్సరములవరకు యీ కంపెనీకి సరిపోవునంత ప్రమాణములో యీ ఖనిజములు లభించును కంపెనీకి కావలసిన యితర ముడివస్తువులు స్థానికముగా దొరకును.

శ్రీ పి. ఎస్. నారాయణగారు, తన గనులనుండి అసలు ఖరీదుకుగాని మార్కెటు రేటుకు 10% తక్కువ ఖరీదుకుగాని, ఏది తక్కువో అంతకు, అవసరమై మెరుగున ఖనిజములను సప్లయి చేయుటకు, వారితో డైరెక్టర్ల బోర్డువారు సంప్రతించియున్నారు. ఈ విషయములో కంపెనీవారు శ్రీ పి. ఎస్. నారాయణగారితో ఒక అగ్రిమెంటును వ్రాసికొందురు. కంపెనీ స్వంతముగా గనులను సేకరించుటకు నిశ్చయించు వరకు యీ యేర్పాటు సాగుచుండును.

వ్యాపారపు అంచనా

మంచిరకము ముడివస్తువుల సప్లయి, చౌకలో విద్యుచ్ఛక్తి, నీరు, సమర్థనీయమైన సాంకేతిక సలహా, మొదలైన అనేక సదుపాయములు కంపెనీకి యేర్పడి యుండుటచేత, 1946-47 సం॥నకు రు 10,00,000 ల విలువగల సరుకును తయారుచేయ వచ్చునని డైరెక్టరులు అంచనా వేసియున్నారు. ఇదివరకే విస్తరింపబడిన మార్కెట్లవల్లను, మెరుగు పరిశ్రమకు భారతప్రభుత్వమువారు యివ్వబోవు రక్షణవల్లను, పైన తెలిపిన విధముగా కంపెనీలో తయారగు సరుకు యావత్తు సిద్ధముగా అమ్ముడుపోవునని డైరెక్టర్లకు నమ్మకము కలదు. పైన తెలిపిన ఉత్పత్తి, అమ్మకము మీద ఎంత తక్కువగా మదింపు వేసినను, కంపెనీ వ్యాపారము, షేరు హోల్డర్లకు మంచి ప్రతిఫలము చేకూరునట్లుగా ఫలించునని డైరెక్టర్లు తలంచుచున్నారు.

ఫ్యాక్టరి

దిగ్విజయమైన రైలు, రోడు రవాణా సౌకర్యములతో మల్లేశ్వరం, యశ్వంతపూరు రైల్వేస్టేషనుల మధ్య, బెంగుళూరుయొక్క పారిశ్రామిక ప్రాంతములందు ఫ్యాక్టరీ నిర్మింపబడును.

మేనేజిమెంటు

డైరెక్టర్ల సాధారణ యజమాయిషికి లోబడి, పది సంవత్సరములవరకు కంపెనీ మేనేజింగు ఏజంట్లుగా పనిచేయు మెసర్సు పి. ఎస్. నారాయణ అండ్ కంపెనీ లిమిటెడ్ వారిచే, కంపెనీ వ్యవహారములు నిర్వహింపబడును.

పనిచేయుచున్న కాలములో మేనేజింగు యేజంట్లకు, కంపెనీ పాలుపరి నికరలాభములనుండి 10% పారితోషిక మివ్వబడును. లాభములు చాలినంతగాని, అసలేగాని, రాకపోయినచో, పాలుకు రు 6,000 లకు తక్కువకాకుండ యివ్వబడును. 1938 సం॥ మైసూరు కంపెనీల ఆక్టు XVIII సెక్షన్ 87 (సి) సబ్‌సెక్షన్ 3 నిబంధనల ప్రకారము కంపెనీ నికరలాభములు లెక్క కట్టుకొనబడును.

షేర్లకు దరఖాస్తు

కంపెనీ ప్రాస్పెక్టస్, మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ ఆధారముమీద షేర్లకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ మరియు మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ ప్రతులు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునుండిగాని, కంపెనీ అండర్‌రైటర్లనుండిగాని, బ్యాంకర్లనుండిగాని పొందవచ్చును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

జె. డబ్ల్యు. టి. మోహన్ వైద్యశాస్త్రి

పిల్లలకు పెద్దలకుకూడా వేసవిసేగాక కాలమందైనను గుణము చేయును. వెల 6 1/8/- లకు మించకుండా గుణమునకు హామీయిచ్చి వర్తకులకు లభ్యమైదరు. వివరము అన్నియు మందుతో గలవు.

ఏజెంట్సు:

ఎ. యస్. నారాయణ సన్సు,

కాకినాడ.

ఫ్లోరిక్లోరా

డి. డి. టి.

(డిక్లోరో - డిఫెనైల్ - ట్రిక్లోరియోథేన్)

పౌడరుగాను ద్రావకంగాను

యిప్పుడు లభించును.

దోమలు, నల్లులు, ఈగలు, చీమలు, బొద్దింకలు, కుమ్మరిపురుగులు, మొదలైన వాటిని నాశనం చేస్తుంది. ధాన్యాదులకు, దుస్తులకు, మొక్కలకు సంరక్షణగా నుపయోగింపవచ్చును.

వివరములకు :

జోషి పండిట్ అండ్ కో., లిమిటెడ్

పోస్టు బాక్సు నెం. 68, బరోడా.

ఏజెంట్లు :

పి. కె. జాపీ అండ్ కో.,

పి. టి. మదరాసు.

కాశ్మీర్ అన్నిదగ్గుల అమోఘనివారిణి. అన్నిచోట్ల దొరకును.

సీసా రు. 1-12-0.

గిరిజా అండ్ కో,

దానవాయిపేట, రాజమండ్రి.

ఈశ్వరస్య

రత్నపురుషతైలం

ఆంధ్రదేశమందుప్రశస్తికెక్కినది. అన్నిచోట్లదొరకును.

ఈశ్వర ఫార్మసీ - రాజమండ్రి

ప్రకటన

మెసర్సు బిన్నీ అండ్ కో.,

(మద్రాసు) లిమిటెడ్., వారు విశాఖపట్టణములో తమ బ్రాంచి ఆఫీసును తిరిగి తెరచినారు. ఉత్తర సర్కారులు-దత్తమండలములనుండి యీ క్రింది వాటి కొరకు యెంక్వయిరీలను సంతోషముగా గమనించగలరు.

పెయింట్లు; ఎనామెల్సు; వార్నీసులు; సిస్టెంపర్సు; ఎల్లవిసెనిత్తులతైలము (లిన్సీడు ఆయిల్); లిథో వార్నీసులు; ఆయిల్ ఇంజనులు; బెల్టింగులు; బాల్ అండు రోలర్ బేరింగులు; గ్రీజ్; హాక్సా బ్లేడులు; ఫైల్సు; ఎలక్ట్రోడ్సు; ఎలక్ట్రిక్ వెల్డింగు ప్లాంట్సు; "సైట్ ఫీడ్" (Sight Feed) అసిటిలిన్ జెనరేటర్లు మరియు "విక్టర్" ఆక్సీ అసిటిలిన్ వెల్డింగు అండ్ కటింగు ఎక్విపుమెంట్; పంపులు; అన్ని పనులకు పనికివచ్చే టూంకులు—ఎమ్. ఎస్. అండ్ ప్రెస్టన్‌టీల్; వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ మరియు ఫిల్టర్లు; ఎలెక్ట్రికల్ మెషినరి మరియు పరికరములు; వైరింగు; ఎలక్ట్రిక్ బలుబులు మున్నగునవి; రబ్బర్ గ్లోవులు; హస్తకవచములు, షీటింగు, వోసుపైపులు; రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ (క్రమ్రియల్ అండ్ డొమిస్టిక్); టార్పాలినులు; మోకులు (సిసాల్, నార, జనపనార మరియు నూలు) హెల్డుకార్డు, షాప్ వైస్సు, జ్యాక్ గాస్కెటింగు.

ఉత్తర సర్కారులు, దత్తమండలముల వారు యీ క్రింది చిరునామాకు వారికి కావలసిన వానిని గురించి వివరముగా వ్రాసిన యెడల శ్రద్ధతో పరిశీలించి వెంటనే గమనింపబడును.

మెసర్సు బిన్నీ అండ్ కో.,

(మద్రాసు) లిమిటెడ్,

విశాఖపట్టణము.

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

వర్తకం కోసము వరుసలెత్తడ మంటే, కష్టతరమైనదని అన్నమాట. అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయమగును. ఈ అధికబలము చేకూర్చు కొనటానికి, జవసత్వముల నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవాబిస్తాడు. S. T. V.

రెండు సమస్యలు

1 2 3 4

సమస్య:— నాలుగు అగ్గి పుల్లలను తీసివేసి, ఐదు చదరములను ఉండనిండు.



జవాబు:— 1. 2. 3. మరియు 4 చదరములను ఏర్పరచు

వెలుపలి పుల్లలను తీసివేయుడు.

నాలుగు చదరములు పోయి ఐదు చదరములు ఉండును.

ఈ సమస్యకు జవాబు కష్టమైనదికాదు. రెండవ సమస్యను పరిష్కరించుటయు కష్టము కాదు. మీరు దాచుకొనిన డబ్బుతో ఏమి చేయవలెను?

మీ డబ్బును

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో

పెట్టుబడి చేయుడు.

వీటివలన కలుగు ముఖ్యమైన లాభములు ఏవనగా:—

1. మీరు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను 5, 10, 50, 100, 500, 1000 లేక 5000 రూపాయలకు కొనవచ్చును.

2. ఒక కుటుంబములోని ప్రతి మనిషియు (ఈడు వచ్చిన మనిషి లేక మైనరు) 5,000 రూపాయల వరకు కొనవచ్చును. ఇద్దరు కలిసి 10,000 రూపాయల వరకు కొనవచ్చును.

3. 12 సంవత్సరములలో వీటి విలువ 100 కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ, రూ 1-8-0 లు అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డి.

4. వచ్చే వడ్డిమీద ఇన్‌కంటాక్సు కట్టనవసరము లేదు.

5. 2 సంవత్సరములు దాటిన తరువాత వీటిని రొక్కమునకు మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్ల విషయములో 18 మాసములు దాటిన చాలును)

6. రొద్ది మొత్తములను దాచుకోగలవాడు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. ఇట్లు కొనగా కొనగా, స్టాంపుల మొత్తము 5 రూపాయలైనపుడు, వాటికి బదులుగా ఒక సర్టిఫికేటును పుచ్చుకొనవచ్చును.

7. సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారము పొందిన ఏజెంట్ల వద్దగాని, సేవింగ్సు బ్యూరోలలోగాని దొరకును.

మీ సేవింగ్సు గ్రూపులో మీరు ఇప్పుడే చేరండి!

సర్వవర్ణ శ్రేయస్సుకై పాటుపడవలెను

ఆంధ్రదేశ బ్రాహ్మణసభలో అధ్యక్షుని ఉద్ఘాటన

బెజవాడ, అక్టోబరు 6: నడుమూడు ఆంధ్రదేశబ్రాహ్మణమహాసభ 5వ వార్షికోత్సవము 9 గంటలకు బెజవాడలో శ్రీ లలితాసదనములో కొప్పూరు సంస్కృత కళాశాలాధ్యక్షులైన శ్రీ జటావల్లభుల పురుషోత్తము ఎం. ఏ. గారి అధ్యక్షతను జరిగెను. ఆంధ్రదేశ వివిధప్రాంతములనుండి వచ్చిన సుమారు 400 మంది పండితుల లోను అయిదారువందలమంది లౌకికుల తోడను సభ కలకలలాడెను. శ్రీ కొతా సూర్యనారాయణరావుగారును, శ్రీ బులుసు సుబ్రహ్మణ్యముగారును, శ్రీ తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రిగారును అధ్యక్షులకును సభ్యులకును స్వాగత వాక్యములను పలికిరి.

శ్రీ పురుషోత్తముగారు తమ యధ్యక్షోపన్యాసములో బ్రాహ్మణులు తాము బ్రాహ్మణులమని సైకిచెప్పుకొనుటకే సిగ్గుపడుచున్నారనియు, ఈ బిడియము పీడిస్వసంఘాభివృద్ధికై సంస్థలను గ్రామగ్రామమున స్థాపించుకొనినపనే కాని యీజాతి పరమ హైన్యతను పొందుననియు, సర్వవర్ణ శ్రేయస్సును దృష్టిలో నిడికొనిసంఘసామరస్యమును వృద్ధినొందించుచు బ్రాహ్మణ వ్యక్తిత్వమును వీడక యొక నూతన చైతన్యముతో బ్రాహ్మణులు సర్వతో ముఖాభివృద్ధి నొందవలసి యున్నదనియు నుడివిరి.

మహాసభలో నీ క్రింది తీర్మానములు జరిగెను:—

పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి యాధిపత్యమున కేంద్రములో తాత్కాలిక ప్రభుత్వము ఏర్పడినందుకు ఈ మహాసభవారు తమ సంతసమును వెలిబుచ్చుతూ ఈ ప్రభుత్వము మత విజ్ఞాన సంరక్షణముక్షేత్రము లోడ్పడునని ఆశించుతూనూ, ముస్లింలీగు కోరుచున్న పాకిస్తాన్ యావద్భారత క్షేమమునకు అత్యంతము అనర్థదాయక మగుటచేత నట్టి దేశ విభజనమును కెంతమాత్రము నంగీకరింపరాదనీ, ప్రజాపరిమత్తులో వర్ణికరణ విధానమును అసందిగ్ధముగ నిరాకరింపవలెననీ కాంగ్రెసునూ, భారత ప్రభుత్వమునూ, బ్రిటిషు ప్రభుత్వమునూ కోరుతూనూ, నేటి బ్రాహ్మణ సంఘములలో అనేకులు నిర్వ్యాపారముగా కాలక్షేపము చేయుచున్నందుకు విచారిస్తూ పల్లెలలోని బ్రాహ్మణులు వ్యవసాయమును ముఖ్యవృత్తిగా నవలంబింపవలెననీ, తమ విజ్ఞాన సంప్రదాయములకు భిన్నము గాని కుటీర పరిశ్రమలను వాణిజ్యమును గూడ పూనవలెననీ తీర్మానాలు చేశారు.

కర్నూలుజిల్లా ఆదిఆంధ్ర మహాసభ 4వ సమావేశం

మంత్రి భాష్యంగారి ప్రారంభోపన్యాసం

కర్నూలు; అక్టోబరు 4 :కర్నూలు జిల్లా ఆదిఆంధ్రమహాసభ నాల్గవ సమావేశం నందికొట్కూరులో పి జియ్యరుదాసుగారి అధ్యక్షత కింద జరిగింది.

స్వాగతశాఖమంత్రి కే. భాష్యంగారు సమావేశమును ప్రారంభించుచు అంటరానితనము హిందూ సంఘమునకు ఒక కళంకమనీ, దానిని నిర్మూలించుటకు యెల్లరు పూనుకొనవలెనని హెచ్చరించి మదరాసు ప్రభుత్వమువారు హరిజనాభివృద్ధికి కోటి రూపాయలు ప్రత్యేకించిరనీ, మద్యపాన నిషేధము జిల్లాలో అమలులోనికివచ్చినందున హరిజనులు ఆర్థికముగా బాగుపడుటకు అవకాశమున్నదనీ, హరిజనులకు జిల్లాలోనున్న అన్ని దేవాలయములలో ప్రవేశమిప్పించుటకు కాంగ్రెసువారు కృషిచేయవలెనని హెచ్చరించిరి.

అధ్యక్షులు జియ్యర్ దాసుగారు తన ఉపన్యాసములో హరిజనులకు నిత్యజీవితములో కలుగుచున్న కష్టములను వివరించుచు, దేవాలయ ట్రస్టు బోర్డులలో హరిజనులను సభ్యులుగా చేర్చుకొనవలెననియు, ప్రతిగ్రామపట్టణములలో హరిజనులను ప్రత్యేక స్థలములయందు నివసించునట్లు చేయక గ్రామ మధ్యమునసే యుండి హిందూసవర్ణులతో కలిసిమెలసి యుండవలెననిరి.

పార్లమెంటరి కార్యదర్శి శ్రీ బి. యస్. మూర్తిగారుకూడ మాట్లాడిరి. తాత్కాలిక కేంద్ర ప్రభుత్వమందును, మదరాసు మంత్రివర్గములోను కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలలో హరిజనులయొక్క ప్రాతినిధ్యముండవలెనని మదరాసు ప్రభుత్వమువారు హరిజనాభివృద్ధికి ప్రత్యేకించినకోటి రూపాయలలో కొంతభాగము కర్నూలు జిల్లాకు ప్రత్యేకించవలెననియు, మొదలగు తీర్మానములు చేశారు.

కీ॥ శే॥ శ్రీమతి బాపిరాజుగారు

బందరు, అక్టోబరు 6: స్థానిక అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగారైన శ్రీ అల్లాడ సత్యనారాయణమూర్తినాయుడుగారి భార్య శ్రీమతి బాపిరాజుగారు గత శుక్రవారము బందరులో పరమపదించిరని తెల్పుటకు చింతిల్లుచున్నాము. స్వ. వి.

గాంధిజీ రంగాగార్ల శిలా విగ్రహాలు

నాగాయిలంకలో ప్రతిష్ఠాపనోత్సవం

నాగాయిలంక, అక్టోబరు 6: మహాత్మాగాంధి, ఎన్. జి. రంగాగార్లు దేశానికీ, ఆంధ్రరాష్ట్రానికీ చేసిన సేవలను పురస్కరించుకొని ఈ గ్రామస్థులు ఆ ఇద్దరు మహాశయుల శిలావిగ్రహాలను మొన్నను ఇక్కడ గాంధిచౌకులో ప్రతిష్ఠించి తమ భక్తి ప్రపత్తులను నెల్లడించారు. విగ్రహప్రతిష్ఠాపనకు ముందు విగ్రహములను ఊరేగించారు. ఊరేగింపులోనూ, ప్రతిష్ఠాపన సభలోనూ దాదాపు 10 వేల ప్రజలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

గాంధిగారి విగ్రహాన్ని ఎన్. జి. రంగాగారున్నూ, రంగాగారి విగ్రహాన్ని గొట్టిపాటి బ్రహ్మయ్యగారున్నూ ఆవిష్కరించారు. సభకు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, మాగంటి బాపినీడు, మాగంటి అంకినీడు, కొసరాజు బసవయ్య మొదలైన రాష్ట్ర, జిల్లా, తాలూకా, గ్రామ నాయకులు హాజరైనారు.

దాని బసవయ్య, కౌపూరి వెంకటరామయ్యగార్లు స్వాగతపత్రం సమర్పించారు.

రంగాగారు, గాంధీగారివంటి వ్యక్తి ప్రపంచంలో ఎక్కడా లేడనీ, రైతు, కూలీ ప్రజారాజ్యస్థాపనకు ఆయన కంకణం కట్టుకొన్నాడనీ చెప్పి, దక్షిణాఫ్రికాలోనూ, భారతదేశంలోనూ గాంధిజీ భారత స్వాతంత్ర్యోద్యమాలను ఏవిధంగా నడుపుకొచ్చిందీ విపులంగా వివరించారు.

గొట్టిపాటి బ్రహ్మయ్యగారు, రంగాగారు 1926 లో లండన్‌నుంచి తిరిగివచ్చి నది లగాయతు నేటివరకు దేశానికి చేసిన సేవనూ, త్యాగాలనూ ప్రశంసించారు.

మాగంటి బాపినీడు,దుగ్గిరాల బలరామకృష్ణయ్యగార్లు గాంధిజీ, రంగాగార్ల సేవా త్యాగాలను గురించీ, శక్తిసామర్థ్యాలను గురించీ ప్రసంగించారు.

రంగాగారికి హైస్కూలు కమిటీవారు 116 లూ చేనేతపారిశ్రామికులు అర్ధనూట పదార్థాలూ కానుకగా ఇవ్వగా వారు ఆ మెత్తాలను చేబ్రోలులోని రైతాంగ విద్యాలయానికీ, ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘానికి విరాళ మిచ్చారు.

కోటాగుడ్డ ఇబ్బంది

ఇంతవరకూ దివితాలూకాకు కోటాగుడ్డ సప్లయికాలేదు. ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. (స్వ. వి.)

వనారసగోవిందరాయ శిలా విగ్రహ స్థాపన

బెజవాడ, అక్టోబరు 1: నాట్యకళోద్ధారక శ్రీ వనారస గోవింద రాయుని శిలా విగ్రహమును స్థానిక డేవీపార్కులో ప్రతిష్ఠాపనచేయుటకు అనుమతిస్తూ స్థలాన్ని మంజూరుచేస్తూ నిన్న జరిగిన పురపాలక సంఘసమావేశంలో తీర్మానించారు.

గుడివాడ తాలూకా చేనేత కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

గుడివాడ, అక్టోబరు 1: పైసమావేశం నేడు తుమ్మలచర్ల వెంకటేశ్వర్రావుగారి అధ్యక్షతను గుడివాడలో జరిగినది. ఈ దిసుగ తీర్మానములు చేయడమయినది.

ఖాదీస్కీమును ప్రవేశపెట్టి చేనేత పరిశ్రమకు అభివృద్ధి రక్షణ కల్పించుటకు పూనుకున్న ప్రధాని ప్రకాశంగారిని అభినందిస్తూ, ప్రభుత్వమును అస్తవ్యస్తము చేయ సమకట్టినవారిని నిరసించుచున్నారు.

ప్రకాశంగారు తలపెట్టిన ఖద్దరు స్కీమును ప్రతి పారిశ్రామికుడు పూనుకొని తోడ్పడుటకుగాను పారిశ్రామికులను హెచ్చరించుచున్నారు.

మద్రాసు రాష్ట్రములో తయారయ్యే నూలుతో చేసేత పారిశ్రామికులకు కావలసినది పోను మిగిలినదే ఇతర రాష్ట్రములకు సప్లయిచేయవలసినదిగ యీ సభవారు ప్రభుత్వమును కోరుచున్నారు. (స్వ. వి.)

గారఫిర్కా అభివృద్ధి స్కీము ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, అక్టోబరు 8 : ఉత్తర విశాఖజిల్లాలోని గారఫిర్కా అభివృద్ధి స్కీము ప్రారంభోత్సవము ఉత్తరవిశాఖ జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు అబ్దుల్ రహీమాన్ సాహెబుగారు నిన్నను జరిపిరి.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి టి. హరిహరరావుగారు గ్రామ స్వయంపోషకత్వానికి యేర్పడిన యీ డెవలప్‌మెంటు స్కీము గాంధీజీ యాశీర్వాముండెననిన్నీ, యీస్కీము తప్పక జయప్రదమై యీఫిర్కాలోని జనులందరూ ఆహార, వస్త్ర, సమస్త గృహోపయోగ వస్తు సామగ్రిని గ్రామంలో స్వయంగా తయారుచేసుకొని స్వయంపోషకత్వాన్ని సాధించగలరనియు విశ్వసిస్తున్నాననిరి.

డెవలప్‌మెంటు ఆఫీసరు భీమిడిపాటి కృష్ణమూర్తి, శ్రీ కాపుశం తహశీల్దారు, ప్రజలు అన్ని విషయాల్లోనూ సహకారము చూపాలన్నారు.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

శీకాయ సప్లై చేయుటకు టెండరు

1946 నవంబరు, డిశంబరు మాసములలో 80 టన్నుల శీకాయ సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరుమీద, "GS/OR/252 of October 1946" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరుఫారము ఖరీదును పంపే మణిఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లుయావత్తు రైల్వే పేమాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకే పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు, పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును నూపించి, దినవసంతకముదారుని ఆఫీసులో సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలతో టెండరుఫారముపొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 28-10-46 సాయంత్రము 3 గంటలు.

Madras 8-10-46 } Dy. GENERAL MANAGER, (Grain Shops,)

నాకవిత్వము 5 గంటలు

ఆనందించిరి కాశీచే గానముచేయించగా శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద (సంగనామల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

సంప్రదించుడు

నరముల దౌర్బల్యమునకు, స్త్రీ పురుష సంబంధములైన సకల పురాణవ్యాధులకు సెక్సాలజిస్టు డా॥ నారూను మద్రాసు జి. టి. 24, బ్రాడ్వేలో నారూ హాస్పిటలునందు సంప్రతించుడు.

రోజూ ఉదయము 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 7 వరకు. ఆదివారములు ఉదయము 8 మొదలు 12 వరకు మాత్రమే.

N. B. చికిత్స విషయమంతయు మిక్కిలి రహస్యముగా నుంచబడును. జవాబుకు తపాలాబిళ్లలు పంపవలెను. వరిబీజము, మూలశంకవ్యాధులు, శస్త్రచికిత్స అక్కరలేకుండా వారము రోజులలో కుదుర్చబడును. నెం.1

కార్మిలో

బాల సంరక్షణి



విరేచనాలు, కలరా, మలబద్ధకము, అజీర్ణము, పురుగులు, కాన్పు, జ్వరము, యీడ్పులు, శోథ వంటి రోగములను నివారించుచున్నది. దంతోత్పత్తిని సులభతరముగా చేయుచున్నది. విరేచనము బలాత్కారముగాను, వాత్సల్యవంతముగాను చేయుచున్నది.

బిడ్డ బరువు అరచేతి బొ. 1

పుష్టిగల ఉదరము

కర్నూలు:—శ్రీ అజ్జిరెడ్డి, టెండర్ ఆఫ్ ఇండియన్ కంపెనీస్, 250, మద్రాసు

స్టాకిస్టు—బాలా అండు కంపెనీ, మద్రాసు

తరువు యాళ్ళలో అన్ని పెద్దలయందు దొరుకును

హృదయం: ఊపిరితిత్తులు

అపూర్వ చ్యవనప్రాశం

విటమిన్లు, అభ్రకం, ముత్యములు

రక్తవృద్ధి, దగ్గు, కఫ, ఆయాసము, ఉబ్బసము, పిల్లికూతలు, దీర్ఘకాలపుజలుబు, జీర్ణ మొదలగు గుండె, ఊపిరితిత్తులవ్యాధులకు చక్రాయుధము. శరీరమునకు బలము, జవసత్వములు నొసంగును. 30 దినములకు డబ్బీ రూ 5/- పోస్టుఖర్చులు 12 అణాలు వేరు.

చరకాశ్రమం - ఆయుర్వేద ఫార్మసీ 96, పట్నం బజారు. గుంటూరు.

బ్రాంచీలు:-జగ్గయ్యపేట, నరసాపురం.

దీనితో సమానమయినది ప్రపంచములో లేదు

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), ఢిల్లీ.

మహా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్నివిషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను. (అడ్వర్ టైజర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాహూర్ దత్ శర్మ వైద్యభూషణునకు, భవాల్‌పూర్ నవాబుయొక్క మామగారగు ఖలీఫాహుయత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిక," యిటీవల ప్రకటించినది.ఒక ముసలిగొల్లవాడు క్వల్లతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకేసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో చెప్పెనట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే పస్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి., సూపరింటెండెంటు, పెరియార్ డాంజాక్ విల్లా(మద్రాసు)మహాశక్తిదాత వాడుటవల్ల నాటుమందులలో తనకుగల అపనమ్మకము పోయినదని, తూకము 12 పౌలు హెచ్చైనియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను. భోపాల్, రాజకుమార్, బాల్టా కంట్, యీ ఔషధము మరణించుచున్నయొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీయందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. నందన్‌గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని వ్రాసిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్కగవర్నరు, కే. బి. సి. హెచ్. కుషిమహమ్మద్, రాజబహదూర్ ఆఫ్ కాలింపూర్ స్టేట్, నెందలగువారు మహాశక్తిదాతను పేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మా పేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:-20 తులా స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తులా స్వచ్ఛమైన తెల్ల నాళి, 1½ మాష భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పి నూరి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒకతులం వారశాళ వర్కు, 1½ మాష భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులము శుద్ధిచేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచేర్పి నూరి నాల్గవసారి ఒకతులా స్వచ్ఛమైన గంధకాస్లుపూరం, 1½ కర్పూర భీమసేని, మామచేర్పి పుటముబెట్టవలెను. మరల పై బాల్టువిధములు తిరిగి జాగ్రత్తసేయవలెను. అనగా మందును మెత్తముగా 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, చరికసరి "ఇంద్రబాధం" చేర్చి, ఒక ఇనుప పెనముమీద కాల్చి, "ఇంద్రబాధు" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకకుండలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గు మాసము లుంచినపెనక తీసి శనగయంత ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవించవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (బ్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 15 పిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,

Shyam Chakra Karyalaya (Regd).

No. 407, Cawnpore (U. P.)

H. O. Shahjahanpur,

Our Agents:—

1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Saoli, Delhi
3. Mr. C. J. Madappat, Roman Catholic Church, Pappiriseeri (P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పోలిన యితర నకలు మందులకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయగలరు.